# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 3, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


## కార్మికులకు ఇచ్చిన నోటీసులు వెంటనే రద్దు చేయాలి



16లో.. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

## క్యాన్సర్‌కు కారణాలు ఎన్నో

### ప్లాస్టిక్, నాన్ స్టిక్ వంటపాత్రల్లో కారకాలు



ప్లాస్టిక్, నాన్ స్టిక్ వంటపాత్రల్లో కారకాలు

ప్లాస్టిక్ కవర్లు ,వంట నూనెలు చిప్స్ అనేక వాటిలో క్యాన్సర్ కారకాలు

వీటి వాడకం తక్షణం ఆపేయండి నిపుణుల సూచన



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** నిత్య జీవితంలో మనకు కనబడని అనేక వస్తువు లైన ప్లాస్టిక్ కవర్లు వంట నూనెలు, చిప్స్ వంటింట్లో వాడే వస్తువులు ప్లాస్టిక్, నాన్ స్టిక్ సామాగ్రి, వినియోగించే టివి, ఆహారంగా తినేటివి తదితరాలు వాడొద్దని నిపుణుల హెచ్చరించారు. ప్లాస్టిక్, నాన్ స్టిక్ వంట సామాగ్రి, అల్యుమినియం పాత్రల వాడకం కారణంగా క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. నాన్‌స్టిక్ వంట సామన్లు, సైలెంట్ కిల్లర్గా పని చేస్తాయని నిపుణులు వెల్లడించారు. పాత్రలకు ఆహారం అంటుకోకుండా ఉండేందుకు కొన్ని హానికరమైన రసాయనాలతో తయారు చేస్తుంటారు. నాన్ స్టిక్ సామాగ్రి క్యాన్సర్ రావడానికి కారణమవుతున్నట్లు పలు పరిశోధనల్లో వెల్లడైనట్లు చెబుతున్నారు. అలానే ప్లాస్టిక్ కంటైనర్లు కూడా క్యాన్సర్ రావడానికి కారణమవుతున్నాయి. ప్లాస్టిక్ పాత్రల్లో బిస్పినాల్ అనే యాసిడ్ కలిసి ఉంటుంది. ఈ పాత్రల్లో ఆహారపదార్థాలను తయారు చేసుకుని తింటే అనా రోగ్యం పాలవుతారని హెచ్చరిస్తున్నారు. దీనికారణంగా హార్మోన్ల లోపాలు, రోగ నిరోధక శక్తి తగ్గడం వంటి వీ, వీర్యకణాలు తగ్గడం, శారీరక బలహీనత తదితర సమస్యలు తలెత్తుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

2 లో..



2 లో..

## మెడికల్ షాపులపై నిఘా ఏది

ఇష్ట రాజ్యాంగ మందుల అమ్మకాలు

మామూళ్ల మత్తులో డ్రగ్ అధికారులు

**ప్రభాతవార్త, ఎలిగేడు :**
గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక అవసరాల నిమిత్తం భారతీయ విద్యా మండలి ఔషధ నియంత్రణ శాఖ ఆదేశాలు ఇవ్వడంతో గ్రామాల్లో మెడికల్ షాపులకు అనుమతులు ఇచ్చింది వైద్యుల సిఫారసు ఉంటేనే మెడికల్ షాపుల్లో మందులు ఇవ్వవలసి ఉన్న మండలంలోని ఉన్న మెడికల్ షాపుల యజమానులు ఇష్టానుసారంగా మందులను అమ్ముతున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి మందులను ఔషధ నియంత్రణ శాఖ నిబంధనల ప్రకారం దగ్గు జ్వరం నిద్ర మాత్రలు ఏ మందులైన డాక్టర్ ప్రిస్క్రిప్షన్ తప్పనిసరి ఉండాలి ఎలాంటి డాక్టరు ప్రిస్క్రిప్షన్ లేకుండా వ్యాధిని చెప్పితే ఏదో ఒక మందులు ఇచ్చి ..



2 లో..

## ఎమ్మెల్సీగా గెలిచి సోనియాగాంధీకి గిఫ్ట్ ఇస్తా

### అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తాను ఎమ్మెల్సీగా గెలిచి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి గిఫ్ట్ గా ఇస్తానని పట్టభద్రులు ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకం ఉంచి పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిందన్నారు.తనకు సహకరించిన ఢిల్లీ పెద్దలకు రాష్ట్ర నాయకత్వానికి రుణపడి ఉంటానని వెల్లడించారు..

# క్యాన్సర్‌కు కారణాలు ఎన్నో

మొదటి పేజి తరువాయి..

అలాగే ఈ వస్తువులు క్యాన్సర్ వ్యాధికి కూడా దారి తీస్తాయని వైద్య నిపుణులు అంటున్నారు. నిపుణులు సూచించిన పాత్రలనే వంటకు వాడాలని పండ్లు కూరగాయలు వంటివి ఆహారంలో ఉండేలా చూసుకోవాలని క్యాన్సర్కు కారణంగా భావిస్తున్న నాన్ స్టిక్ వంట పాత్రలు, ప్లాస్టిక్ సామగ్రి సూచిస్తున్నారు. కుక్కర్లో వచ్చే వంటకాలు తో పాటు చిప్స్ తినుబండారాలు ఎక్కువగా వేడి చేసి న నూనెను పూరీలు బజ్జి మిర్చి పదేపదే వాడు నప్పుడు.., అలాగే ప్లాస్టిక్ కవర్లలో వేడి ఛాయ వేడి వస్తువులు ఆహారంగా తీసుకున్నప్పుడు క్యాన్సర్లు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాను అని వైద్య నిపుణులు చెబుతున్నారు .

**కల్తీ నూనెల జోరు....**

కల్తీ నూనెలతో వ్యాపారం సాగిస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. దుకాణాల్లో జోరుగా కల్తీ నూనెల అమ్ముతున్నారు అనేక నూనె దుకాణాలలో కల్తీ నూనెలు అమ్ముతూ పట్టు బడ్డప్పటికీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్త అవుతున్నాయి. ఫుడ్ సేఫ్టీ అధికారులు మొద్దు నిద్ర వీడడం లేదని స్థానికంగా విమర్శ లు వినవస్తున్నాయి. తూకాలలో లోపాలు, నూనెలో ఇతర వస్తువులు కల్తీ ఎంత జరు గుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనై నా జిల్లా ఉన్నతాధికారులు నూనెల అమ్మకం రీసైకిలింగ్ నూనె లో వాడడంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**క్యాన్సర్ రాకుండా ఉండేందుకు అవిసె**

గింజలు, చియా విత్తనాలు, చేపలు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని , ప్లాస్టిక్ వాడవద్దని వాడిన నూనేలు వాడ వద్దని, ప్లాస్టిక్ నాన్ ప్లాస్టిక్ పాత్రలు వాడవద్దని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## ఎమ్మెల్సీగా గెలిచి సోనియాగాంధీకి గిఫ్ట్ ఇస్తా

మొదటి పేజి తరువాయి..

ఎమ్మెల్సీ ఎన్నికలకు మరో 23 రోజులే మిగిలి ఉన్నందున ప్రతి కాంగ్రెస్ కార్యకర్తతో మమేకమై ముందుకు సాగుతానని తెలిపారు... ఎమ్మెల్సీ ఎన్నికలు ఉత్తర తెలంగాణ చరిత్రను మార్చే విధంగా ఉండాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తన గెలుపులో పాలుపంచుకోవాలని కోరారు... సీఎం రేవంత్ రెడ్డి, చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, తాను విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు... గత 34 సంవత్సరాలుగా తాను విద్యారంగంలో తెలంగాణ అయితే రాణించానో.. ఏడాది కాలంలో సీఎం రేవంత్ రెడ్డి గారు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు... ఉత్తర తెలంగాణలో కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రభుత్వం మెడికల్ కళాశాల మంజూరు చేసిందని మౌలిక సదుపాయాలు మాత్రం మరిచిపోయిందని ఎద్దేవా చేశారు.. గత ఐదు నెలలుగా ఎమ్మెల్సీ పరిధిలోని 42 నియోజకవర్గాలు పర్యటించాలని.. సమస్యలు తన దృష్టికి వచ్చేయని పట్టభద్రుల సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా ముందుంటానని పేర్కొన్నారు.. కాంగ్రెస్ కారం లోకి వచ్చిన ఏడాదిలోనే 55000 ఇచ్చి యువతకు భరోసా కల్పించిందని గుర్తు చేశారు... కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ పరిధిలో లా కాలేజ్




తోపాటు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేస్తానని ప్రభుత్వం ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు.. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తారని అన్నారు..ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకార భాస్కర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి,కాశిరెడ్డి శ్రీనివాస్ ,శ్రావణ్ నాయక్ , మునిగంటి అనిల్, ఫహాద్ గండి రవీందర్, వెన్నం రజిత రెడ్డి, షబానా ,శరణ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఐఎంఏ ఉచిత వైద్య శిబిరం.

**సేవలను సద్వినియోగం చేసుకున్న నక్కలపల్లి వాసులు**

**శిబిరాన్ని సందర్శించిన మామునూరు సిఐ రమేష్..**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

ఖిలా వరంగల్ మండలం నక్కలపల్లి గ్రామంలో ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలతోపాటు నక్కలపల్లి చుట్టుపక్కల ఇటుక బట్టీల లో పనిచేసే కార్మికులు సద్వినియోగం చేసుకున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ నాగార్జున రెడ్డి సూచనలతో కార్యదర్శి డాక్టర్ అజిత్ మహమ్మద్ పర్యవేక్షణలో వివిధ విభాగాల ప్రత్యేక వైద్యులు చిన్నపిల్లల నుండి పెద్దల వరకు శిబిరానికి వచ్చిన వారికి పరీక్షించినారు. ఉచితంగా బిపి, చక్కెర వ్యాధి, రక్త పరీక్షలు నిర్వహించారు. అవసరమన్న వారికి ఈసీజీ తీశారు. అనంతరం ఉచితంగా ఔషధాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మామనూరు సిఐ రమేష్ హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించిన వైద్యుల బృందాన్ని, ఆస్పత్రి సిబ్బందిని గ్రామ ప్రజలను వైద్య శిబిరం పెట్టినందుకు అభినందించారు. శిబిరం ముగిసిన అనంతరం ఐఎంఏ కార్యదర్శి అజిత్ మహమ్మద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో 150 కి పైగా ప్రజలు వైద్య సేవలు అందుకున్నారని ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఈ ఎన్ టీ వైద్యులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, కంటి వైద్యులు డాక్టర్ విజయ్ కుమార్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రేవంత్, డాక్టర్ జటాదర్, ఎముకల వైద్యులు శిరీష్, స్త్రీ వైద్య నిపుణులు మంతెన శిరీష, మానస శ్యామల, ఉచిత వైద్య శిబిరం ఆర్గనైజర్ వెల్ది రాజేందర్, ఉసిల్ల కుమార్, గ్రామ పెద్దలు ఉసిల్ల మల్లయ్య, మన్నే బాబురావు, సాదు రాజశేఖర్, బన్న కృష్ణ, ప్రజలు పాల్గొన్నారు.



## పేద, మధ్యతరగతి ప్రజల అభివృద్ధి ఆధారిత బడ్జెట్

**మహిళా మోర్చా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి సంగీత**

**పరకాల ఫిబ్రవరి 2( ప్రభాత వార్త )**

పేద, మధ్యతరగతి,రైతులు, చిరు వ్యాపారుల యువ పారిశ్రామికవేత్తల అభివృద్ధి ఆధారిత బడ్జెట్ అని మహిళా మోర్చా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి సంగీత అన్నారు. దేశాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టించి, ప్రపంచ దేశాల్లో భారత్ ను అగ్రగామిగా నిలబెట్టే బడ్జెట్ గా ఉందన్నారు.

దేశంలో వ్యవసాయ రంగాన్ని ఆర్థికంగా మరింత పరిపుష్టం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు ద్వారా నిరుద్యోగ సమస్యను తగ్గిస్తుందన్నారు. ఇటు సంక్షేమానికి, అటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ కేంద్రం సమతుల బడ్జెట్‌ను రూపొందించిందని హర్షం వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో లోపాలను వెతికే వారంతా దేశాభివృద్ధికి వ్యతిరేకులేని మండిపడ్డారు.

మధ్యతరగతి ప్రజలకు ఆదాయ పన్ను పరిమితి రూ. 12 లక్షల వరకు పెంచడం గొప్ప విషయమన్నారు. దేశీయంగా తయారీ పరిశ్రమలకు మద్దతు స్టార్టప్‌లను ప్రోత్సహించడమే లక్ష్యంగా క్రెడిట్ గ్యారంటీ రూ.ఐదు కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంపు సాధారణ విషయం కాదన్నారు. ఐదు లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కింద రూ.2కోట్ల రుణాలు ఇవ్వడం, ఆరోగ్య రంగంలో కీలక నిర్ణయాలు తీసుకుందన్నారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చి భవిష్యత్తు ఆహార భద్రత కోసం రెండో జన్యు బ్యాంకు ఏర్పాటు, వంద జిల్లాలను ఎంపిక చేసి వ్యవసాయంలో అధునూతన పద్ధతులను తీసుకరావడం చరిత్రలో మరిచిపోలేదన్నారు. దేశంలో వెనకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం గోడౌన్లు, ఇరిగేషన్, రుణ సౌకర్యాల కల్పన వంటి నిర్ణయాలు గొప్పయన్నారు.

## మెడికల్ షాపులపై నిఘా ఏది

మొదటి పేజి తరువాయి..

చేతులు దులుపుకుంటున్నారు జలుబు దగ్గు జ్వరానికి తలనొప్పికి కూడా వైద్యుల సూచన లేకుండానే వారికి తెలిసిన మందులను ఇచ్చి రోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వైద్యులు రెండు మూడు రోజులు మందులు రాసిన తగ్గకపోతే పరీక్షలు చేపించి వ్యాధి నిర్ధారణ చేసిన తర్వాత దానికి సంబంధించిన మందులు ఇస్తారు మెడికల్ షాపుల యజమానులు ఇస్తాను సారంగా మందులు ఇచ్చిన అడిగే నాధుడే లేడు కొనుగోలు చేసిన మందులకు రసీదు ఇవ్వవలసి ఉన్న మెడికల్ షాపుల యజమానులు పాటించడం లేదని విమర్శలున్నాయి మెడికల్ ఏజెన్సీలు జనరిక్ మందులను సైతం బ్రాండెడ్ మందులని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఐదు పది రూపాయల గోలీలను మందులను ఎక్కువ ధరలు తీసుకుంటూ రోగుల నడ్డి విరుస్తున్నారు డ్రగ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మెడికల్ షాపుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా నడుస్తుంది

ఫార్మాసిస్టులు ఎక్కడ

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి మెడికల్ షాపుల్లో లైసెన్స్ ఉన్న ఫార్మాసిస్టులు తప్పనిసరిగా మెడికల్ షాపులో ఉండాలి కానీ నిబంధనలు తుంగలో తొక్కి దీపం పెట్టి వెతికిన మెడికల్ షాపుల్లో ఒక్క ఫార్మాసిస్టు కనిపించరు వేరే వ్యక్తుల పేరిట ఉన్న సర్టిఫికెట్లను అద్దెకు తీసుకొని మెడికల్ షాపులను నడిపిస్తున్న పర్యవేక్షించవలసిన డ్రగ్ అధికారులు జిల్లా మెడికల్ అసోసియేషన్ సభ్యుల ద్వారా మామూలు తీసుకొని మెడికల్ షాపులను తనిఖీలు చేయడం లేదని ఆరోపణలు వినవస్తున్నాయి మెడికల్ షాపులకు సంబంధించిన మందులను ఏజెన్సీల ద్వారా కొనుగోలు చేసి రికార్డులను మెయింటెనెన్స్ చేయవలసి ఉన్న ఏ షాపుల్లో నిబంధనలు పాటించడము లేదు ఇప్పటికైనా డ్రగ్ అధికారులు మామూల్లు మత్తు వదిలి మెడికల్ షాపులను తనిఖీ చేసి ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

## శ్రీవెంకటేశ్వర ఆలయ పునరుద్ధరన పూజాధికాలు



*నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

పట్టణంలోని స్థానిక వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ పునరుద్దరణలో భాగంగా కూర్మయంత్రశంకు పూజలు జపములు ప్రారంభమయ్యాయి. అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు దుబ్బా రమేష్, కార్యదర్శి వేమిశెట్టి శ్రీనివాస్, సభ్యులు చింతల నిరంజన్, రామగోని సుధాకర్, వీరమనేని వెంకటేశ్వరరావు, పట్టణ ప్రముఖులు పెండెం రామానంద్, మేరుగు లక్ష్మణ్‌బాబు, పాలాయి రవి, ప్రముఖులు పాల్గొన్నారు.

**-ముగ్గుపోయు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి....**

ఈ నెల 7ఫిబ్రవరి(శుక్రవారం) ముగ్గుపోయుట కూర్మ యంత్ర ప్రతిష్టశంకు ప్రతిష్టలకు ప్రధాన అర్చకులు వెంకటాచార్యులు ముహూర్తం నిర్ణయించగా ఈ కార్యక్రమానికి భక్తులందరు విచ్చేసి వాస్తు పూజలో పాల్గొని నవధాన్యాలు ముత్యం, పగడం, బంగారం, భక్తితో ఆధ్యాత్మిక భజనలు పారాయణాలు చేసి సమర్పించి భగవత్ కృపకు పాత్రులు కావాలని అధ్యక్షులు కోరారు.

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

*నల్లబెల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

మండలంలోని రామతీర్థం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఉచిత పథకాలలో భాగంగా నల్లబెల్లి మండలంలోని రామతీర్థం గ్రామానికి పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించి, ఇండ్లులేని పేదలకు 33 ఇందిరమ్మ ఇండ్లు, 71 ఆహార భద్రత(రేషన్) కార్డులు ఆత్మీయ భరోసా కింద 20కి పైగా రైతులకు ఇవ్వడం ఆనందంగా ఉందని, సీఎం రేవంత్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రామతీర్థం గ్రామ పార్టీ అధ్యక్షుడు మేరుగు శ్రీను, ఉపాధ్యక్షులు చిర్ర నరేష్, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు ఎండి తహరా, మండ కల్పన, బద్ది సంపత్, పొదిల శోభన్‌తో పాటు పొదిల అశోక్, మేరుగు చందర్, మండ శోభన్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీలిమ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత హెల్త్ క్యాంపు

మోటకొండూర్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలో నీలిమ హాస్పిటల్ వారి సౌజన్యంతో జరిగిన ఉచిత హెల్త్ క్యాంపు మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తేవడానికి మాజీ సర్పంచి వడ్డెబోయిన శ్రీలత ఆధ్వర్యంలో నీలీ మా హాస్పిటల్ వైద్య పరీక్షలు పేద ప్రజలకు అందుబాటులోకి వైద్యం చేసుకోవడానికి అవకాశం కల్పించే విధంగా హాస్పిటల్ వారితో ఉచిత హెల్త్ కార్డు 50 సబ్సిడీ వచ్చే విధంగా హెల్త్



కార్డులను ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మరుమముల సదాశివుడు ,బోలగాని సత్యనారాయణ భాస్కరుని రఘునాధ రాజు ,హాస్పిటల్ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు తదితరు పాల్గొన్నారు

# విలేకరులు అరెస్ట్..పరారీలో చీఫ్ బ్యూరో

## -ఒక లాబ్‌ట్యాప్ మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం

## -మిర్యాలగూడ డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

విలేకరుల ముసుగులో ఓ సిఐని బెదిరించి 1లక్ష పదివేల నగదు వసూలు చేసిన కేసులో ఇద్దరు నిందితులను అదివారం మిర్యాలగూడ టూటౌన్‌పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి రాజశేఖర్‌రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.క్రైమ్‌మిర్రర్ డిజిటల్ పత్రికలో కొద్ది రోజులుగా పలువురు ప్రభుత్వ అధికారులను టార్గెట్ చేసి బెదిరింపు వార్తలు ప్రచురిస్తున్నారు. ఇదే క్రమంలో ఇటీవలమిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబును టార్గెట్ చేసి వీరగాథ టైటిల్‌తో వరుస కథనాలు ప్రచురించారు. ఈ వార్త కథనాలపై పోలీస్ ఉన్నతాధికారులు డిపార్ట్‌మెంటల్ విచారణ చేయగా ఎలాంటి అధారాలు లభించలేదు. ఇదే క్రమంలో క్రైమ్ మిర్రర్ చీఫ్‌బ్యూరో అనంద్‌కుమార్, జిల్లా స్టాఫ్‌రిపోర్టర్ తుప్పరి రఘు, మాడ్గులపల్లి విలేకరి పేరబోయిన అంజనేయులులు ముగ్గురు కలిసి సిఐ వీరబాబును రూ.5లక్షల నగదును డిమాండ్ చేసినట్లు తెలిపారు. వరుస వార్త కథనాలతో అందోళణకు గురైన సిఐ వీరబాబు రెండు లక్షలు ఇచ్చేందుకు ఒప్పుకున్నాడు. ఇందులో లక్షా పదివేల నగదును తన మిత్రుని సహాయంతో జనవరి 24న అంజిబాబుకు ముట్టజెప్పారు.ఇందులో పదివేలు అంజిబాబు తీసుకొని



లక్షరూపాయలను జిల్లా స్టాఫ్‌రిపోర్టర్ రఘుకు ఇచ్చాడు. రఘు 15వేల నగదు తీసుకొని మిగతా 85వేలను చీఫ్‌బ్యూరో అనంద్‌కుమార్‌కు ఫోన్‌పే ద్వారా నగదు బదిలీ చేశారు. సిఐ వీరబాబును బెదిరింపులకు గురిన చేసిన అధారాలతో పాటు నగదును స్వీకరించిన పూర్తి అధారాలు సేకరించిన పోలీసులుఅదివారం రఘు, అంజనేయులు ఇద్దరిని అదుపులోకి తీసుకోగా మరో నిందితుడు అనంద్‌కుమార్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారి నుండి ఒక లాబ్‌ట్యాప్, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనంచేసుకోగా, ఈ ముగ్గురి నిందితులపై నల్లగొండ టూటౌన్‌లో వైద్య అరోగ్యశాఖ ఉద్యోగి, నాగార్జునసాగర్‌లో ఓ ఫారెస్ట్ అధికారిని బెదిరించినట్లు మొత్తం 4 కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. బాదితుల ఫిర్యాదు మేరకు విచారణ జరుగుతుందని, బెదిరింపులకు గురైన బాధితులు ఎవరైనా ఉన్నట్లయితే పోలీసులకు ఫిర్యాదు చేయాలని డిఎస్‌పి రాజశేఖర్‌రాజు కోరారు. ఈ సమావేశంలో టూటౌన్ సిఐ నాగార్జున ఉన్నారు.

# వైభవంగా వసంత పంచమి అభిషేకములు

మేళ్లచెరువు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో , శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న కోదండ రామాలయంలో, వేణుగోపాలస్వామి ఆలయంలో ఆదివారం సరస్వతిదేవి ఆవిర్భవించిన, పుట్టిన రోజు సందర్భంగా మాఘ వసంత పంచమి సందర్భంగా అభిషేకములు, వసంత పంచమిపూజలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర ్చనలు,పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో

ఽ ౢ ం ఽ ఎ ా ఽ

రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల



భానుకిరణ్‌శర్మ, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచం ద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివా ఛ రాజగోఎ

# మల్లారెడ్డిగూడెంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో సంస్థాన్‌నారాయణపురం మండలాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.10 లక్షలతో మల్లారెడ్డిగూడెంలో ఆదివారం సిసి రోడ్ల నిర్మాణ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజా పాలనలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం కోసం నిరంతరం పాటుపడుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కరంటోతు శ్రీనివాస్, డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలక్రిష్ణ, నోముల మాధవరెడ్డి, ఏపూరి సతీష్, పానుగోతు బాలు నాయక్, జినుకల మారయ్య, నర్రి ఐలయ్య, కర్తల సాయిలు, వీరమల్ల స్వామి, చలమల్ల నర్సింహారెడ్డి, ఐతరాజు రాములు, మార్కండేయులు, లింగస్వామి, మహేస్, నాగరాజు, అంజిరెడ్డి, మీనయ్య, లింగస్వామి, శ్రావణ్, రమేష్, సముతల, పంతంగి లింగస్వామి, నరేస్, గోపాల్, కృష్ణ తదితరులున్నారు.

# వ్యవసాయశాఖలో మామూళ్ల జోరు

## ఒక్కో ఫెర్టిలైజర్,ఎరువుల షాపునుండి

## రూ.10వేలు వసూలు చేయండి...

**చండూరు,2ఫిబ్రవరి,ప్రభాతవార్త:** వ్యవసాయ శాఖకు తెగులు అంటు కుంది. ఎప్పటి కప్పుడు నిఘా పెట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చూడాల్సిన అధికారులే మామూళ్ల మత్తులో వ్యాపారస్తుల నుండి ఏడాదికి 10వేల రూపాయలకు పైగా మామూలు తీసుకొని అధికారులకు ముట్టజెబుతున్నట్లు తెలుస్తోంది.ఇటీవల డివిజన్ పరిధిలోని 120కిపైగా ఎరువుల దుకాణాలనుండి ఒక్కో దుకాణం నుండి 10వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది.దీనికి ఒక అధికారి ఉంటూ చూసుకుంటున్నట్లుగా ప్రచారం జరుగుతుంది."మా పెద్దసారు కారు కొనుగోలు చేయాలనుకుంటున్నాడు" కనుకనే మీరందరూ ఒక్కో దుకాణం నుండి 10వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.రైతు శ్రేయస్సు కోసం ప్రజా ప్రభుత్వం పని చేస్తుంటే,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అధికారులే ఇలాంటి మామూళ్లకు వసూళ్లకు పాల్పడటం చూసి రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మామూళ్ల వసూలు నిలిపివేసే విదంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రజా సమస్యల పట్ల అంకిత భావంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు మహమ్మద్ లాయక్ అలీ ఆధ్వర్యంలో నూతన 2025 సంవత్సరం క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉద్యోగస్తులు మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి జగన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అజయ్ హుస్సేన్, రాష్ట్ర కోఆర్డినేటర్ జమాల్ షరీఫ్,ఫరాతుల్లా బియబాని ముజఫర్, అలీ బాబా మిస్బావుద్దిన్, మహమ్మద్ అష్రోఫ్, ఖయ్యూం జాఫర్, ఉద్దీన్ సలీం, సలీం పాషా, అక్బర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రాజపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



రాజాపేట మండలంలోని పారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2006 2007 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి ప్రారంభించారు. ఉపాధ్యాయులను శాలువాలు, మెమెంటో లతో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ గోవర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడు మంచి స్థాయిలో స్థిరపడ్డప్పు డే ఉపాధ్యాయులకు గురుదక్షిణం ఇచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు పాఠశాలలో బాల్య స్మృతులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు శిరీష, హరి శంకర్, ప్రకాష్, విద్యారాణి, గౌసుద్దిన్, కమలాకర్ ,శ్రీనివాస్ రామచందర్ ,రామ్ రెడ్డి, సుదర్శన్, మహి పాల్, సిద్ధులు, చంద్రమోళి, సహనా బేగం, విద్యార్థులు మోతుపల్లి నవీన్ కుమార్, మోటి రాజు, కాలే మహేష్, సిద్ది రాజు, చరణ్, భూపతి బాలరాజు, మంగ, బాలమణి, జ్యోతి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మేలు చేయటమే మై హోం ప్రధాన ఆశయం

మేళ్లచెరువు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్‌వారు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రారంభసభలో మైహోం వైస్ ప్రెసిడెంట్ ఉత్తమ్‌సింగ్ మాట్లాడుతూ స్థానిక ప్రజలకు పలు విధాలుగా మేలు చేయటమే మైహోం ప్రధాన ఆశయమని అన్నారు. సుమారు 600 మం దికి ఉచిత వైద్యం, ఉచిత మందులను అందజేశారు. టిబి హారేగేదేశ్‌జీటేగా పథకం గురించి వివరించారు. ఈ కార ్యక్రమాల్లో ఖమ్మం వినాయక సూపర్ స్పెషాలిటీ హాస ్పటల్ వైద్యులు ప్రశాంతి, మహర్షి, ఉదయ్, మై హోం అధికారులు డాక్టర్ నాగేశ ్వరరావు,సాం ఋకిరణ్,అప్పలరాజు,నరేష్,శ్రీనివాస్‌తోపాటు స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామపెద్దలు,వైద్య సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.



## యువత ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలి.

*.. ప్రభుత్య విప్..ఆలేరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*


యువత ఉపాధి అవకాశాలను పెంపొందించుకొని ఆర్థికంగా ఎదగాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్య విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం పట్టణం లో నమోజు రాజు ఏర్పాటు చేసిన నూతన శ్రీ రేణుక ఎల్లమ్మ ఫ్యామిలీ రెస్టారెంట్ దాబా ప్రారంభోత్సవం చేసి, ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమం లో మాజి కాన్సిలర్ చింతల పణి సునీత శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆడేం సంజీవ రెడ్డి, మాజి సర్పంచ్ కుళ్ళ నర్సింహులు,ద్యారాపు శంకర్, కృష్ణ,సుంకరి విక్రమ్, పర్రె రమేష్, ఎండి సలీం, గౌస్, కాసుల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## ముస్తాబైన శ్రీ రామకృష్ణ సాయి మందిరం

*రాజాపేట, 02 రాజాపేట.*

నేడు శ్రీరామకృష్ణ సాయి మందిరంలో వసంత పంచమి వేడుకలు, ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాలు ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు రాజాపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవా రాజపేటలోని మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో 20 సంవత్సరాల ఆలయ వార్షికోత్సవం వసంత పంచమి వేడుకలు సోమవారం నిర్వహించేందుకు ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలమాలలు, వచ్చని తోరణాలు, విద్యుత్తు దీపాలతో సుందరంగా అలంకరించారు. శ్రీ సీతారాముల వారి కళ్యాణం నిర్వహించేందుకు ప్రత్యేక కళ్యాణమంటపాలు పూలతో ఏర్పాటు చేసారు. బ్రహ్మశ్రీ త్రిగుల్ల రామమూర్తి శర్మ, ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ లు పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉదయం గణపతి పూజ, స్వస్తివాచనం, కలశస్థాపన, ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పంచామృత అభిషేకములు, ఆవాహిత దేవత హవనములు కార్యక్రమాలను అనంతరం ఉదయం 11



గంటలకు శ్రీ సీత రామచంద్ర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూల పందిరిలో కనుల పండుగ నిర్వహించెందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శ్రీ స్వామి వారి కళ్యాణోత్సవం అనంతరం సరస్వతి పూజ, సామూహిక అక్షరాభ్యాసం, కార్యక్రమాలు జరపనున్నారు మధ్యాహ్నం భక్తజనులకు మహదాశీర్వచనము తీర్థప్రసాదవేతరణ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు, సాయంత్రం మాంటిస్సోరి స్కూలు కరస్పాండెంట్ దశరథ ఆధ్వర్యంలో విద్యార్థినిలు రామాయణ నృత్య సహిత కథగానాన్ని, సాయంత్రం పల్లకి సేవ అనంతరం హైదరాబాదుకు చెందిన పబ్బోజు శోభారాణి బృందం చే మంగళ నీరాజన సేవా భజన కార్యక్రమాల్ని చేపట్ట నున్నట్లు భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వివాహకులు కోరారు.

## కొత్త చెరువులో జేఏసీ రైతుల నిరస

*రాజాపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

మండల రైతు జేఏసీ ఆధ్వర్యంలో రాజాపేట గ్రామంలోని కొత్త చెరువులో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ 0,బీర్ల ఐలయ్య నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జెసి కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, మండల పార్టీ సెక్రెటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ బెడిద వీరేశం, బిజెపి నాయకులు చిగుళ్ల బీరయ్య, చిలిమల్లపల్లి లక్ష్మణ్, సాధన బోయిన శంకర్, అంకతి సుదర్శన్, అకతి నరసయ్య, వెంకటేష్, వడ్డరి



కిష్టయ్య, బుడిగజగాల జిల్లా అధ్యక్షుడు రాజు, అంకతి రాజేశ్వర్, కాకల చిన్న ఉపేందర్, రామిడి సత్తిరెడ్డి, నాగపురి పుల్లయ్య, సురేష్, రేణిగుంట మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట వడ్డెర సంఘం మండల అధ్యక్షునిగా గొలుసుల యాకూబ్

*రాజాపేట, ఫిబ్రవరి*

తెలంగాణ వడ్డెర సంఘం రాజపేట మండల అధ్యక్షుడిగా సోమరం గ్రామానికి చెందిన గొలుసుల యాకూబ్ ని మండల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రాజపేట మండల ముఖ్య నాయకుల సమావేశం సోమరం గ్రామంలో గొలుసుల శంకరయ్య అధ్యక్షతన జరగగా ఏకగ్రీవంగా సమావేశంలో ఎన్నుకున్నారు. ఆయనకు వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందజేసారు .అనంతరం గొలుసుల యాకుబ్ మాట్లాడుతూ తనమీద నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు కులస్తులకు, రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఆయిలమల్లు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ఉన్న ఏ ఒక్కరికి వడ్డరికి సమస్య వచ్చిన తక్షణమే పరిష్కారం కోసం పనిచేస్తానని ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా మండలంలో ఉన్న వడ్డెర్లకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గొలుసుల శంకరయ్య, దండ్ల ఉప్పలయ్య, గొలుసుల నరసింహ, గొలుసుల స్వామి, గొలుసుల కిష్టయ్య, గొలుసుల ఉపేందర్, పల్లపు సుశీల, గొలుసుల బాబు, దండుగుల యాదమ్మ,వడ్డెర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్య తీసుకోవాలంటూ ఫిర్యాదు

*రాజపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

ప్రభుత్వ బీర్ల ఐలయ్య పై టిఆర్ఎస్ పార్టీ వారు, చానల్స్ వారు సోషల్ మీడియా ద్వారా చేసిన నిరాధార ఆరోపణలపై తీవ్రంగా ఖండిస్తూ ప్రచారం చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆదివారం పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ మాట్లాడారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాదోత్ విటల్ నాయక్, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్, గౌర బక్కయ్య, రావుల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## వడ్డెరలను తక్షణమే ఎస్టీ లో చేర్చాలి

*ఆలేరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

వడ్డెరలను తక్షణమే ప్రభుత్వం ఎస్టీ లో చేర్చాలని వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇత్తరి గణేష్ అన్నారు. ఆదివారం తెలంగాణ వడ్డెర అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆలేరు మండల కేంద్రంలో వడ్డెర సంఘం భవనంలో మండల అధ్యక్షుడు మార్గ సత్తయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం రాజపేట మండల అధ్యక్షునిగా సోమారం గ్రామానికి చెందిన గొలుసుల యాకూబ్ కు నియామక పత్రాన్ని అందజేశారు..ఈ కార్యక్రమంలో ఆలేరు మండల యూత్ అధ్యక్షులు మార్ల సాయి కుమార్, వనం యాదగిరి వల్లెపు మల్లేష్, దండుగుల అశోక్, బోట్ల శ్రీనివాస్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పట్ల అంకిత భావంతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు మహమ్మద్ లాయక్ అలీ ఆధ్వర్యంలో నూతన 2025 సంవత్సరం క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు

## విద్యుత్ శాఖ అధికారి పై చర్య తీసుకోవాలి

*ఆలేరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో విధులు నిర్యహిస్తున్న విద్యుత్ శాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా కార్యదర్శి జాలపు సురేందర్ రెడ్డి కోరారు.సోమవారం ఏర్పాటు చేసిన సమావేశం లో ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ అధికారి విధుల పట్ల నిర్లక్ష్యం ధోరణి వహిస్తున్నాడని జాలకు సువర్ణ వ్యవసాయ భూమి వద్ద ట్రాన్స్ఫార్మర్ 16 కే వి విద్యుత్ అధికారులు జీవన రాశులకు చుట్టూ ఎలాంటి రక్షణ కవచం ఏర్పాటు చేయడంతో ఆదివాసీ కమ్మలమ్మ గొర్ల కాపరి దాహం కోసం వెళ్లిన ఒక్క మేక విద్యుత్ షా గురై వెంటనే మృతి చెందడంతో వారు కన్నీరు మున్నీరయ్యారు. గ్రామంలో రైతులందరూ విద్యుత్ శాఖ అధికారి పై చర్యలు తీసుకోవాలని బలంగా కోరుకుంటున్నారు.

## నాయబ్ తహసిల్దార్ గా పదోన్నతిపై యాదగిరి బదిలీ

*రాజాపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

రాజాపేట తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా చక్కగా విధులు నిర్వర్తించిన యాదగిరి నాయబ్ తాసిల్దారుగా ప్రమోషన్ పై సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలం కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం యాదగిరిని తహసిల్దార్ దామోదర్ ఇతర కార్యాలయ ఉద్యోగులు జర్నలిస్టులు అభినందనలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి రాంజీ నాయక్ బియ్యం అందజేత

*రాజాపేట, ఫిబ్రవరి*



డావత్ ఈశ అనారోగ్యంతో మరణించగా ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించిన రాంజీనాయక్ చౌహాన్ 50 కిలోల బియ్యం అందచేశారు. ఈకార్యక్రమంలో ఎ. ఎం.సి. డైరెక్టర్ మాలోత్ విఠల్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు మాన్య నాయక్ చందు నాయక్, సీతారాం నాయక్, హీరాలాల్ నాయక్, గ్రామ శాఖ అద్యక్షులు నరసింహ నాయక్, శ్రీను నాయక్, శ్రీకాంత్ నాయక్, బిచ్చు నాయక్, నగేష్ నాయక్, రాజేష్ నాయక్, రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరలను తక్షణమే ఎస్టీ లో చేర్చాలి

*ఆలేరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*



వడ్డెరలను తక్షణమే ప్రభుత్వం ఎస్టీ లో చేర్చాలని వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇత్తరి గణేష్ అన్నారు. ఆదివారం తెలంగాణ వడ్డెర అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆలేరు మండల కేంద్రంలో వడ్డెర సంఘం భవనంలో మండల అధ్యక్షుడు మార్గ సత్తయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం రాజపేట మండల అధ్యక్షునిగా సోమారం గ్రామానికి చెందిన గొలుసుల యాకూబ్ కు నియామక పత్రాన్ని అందజేశారు..ఈ కార్యక్రమంలో ఆలేరు మండల యూత్ అధ్యక్షులు మార్ల సాయి కుమార్, వనం యాదగిరి వల్లెపు మల్లేష్, దండుగుల అశోక్, బోట్ల శ్రీనివాస్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో తెలంగాణ ఊసే లేదు

## కేంద్ర బడ్జెట్ బీహార్ రాష్ట్ర బడ్జెట్ గా కనిపిస్తోంది

## రింగ్ రోడ్డు మెట్రో రైల్ మూసి పునరుద్ధరణకు ఒక్క రూపాయి కేటాయించలేదు

## పసుపు బోర్డు ఏర్పాటు చేసిన బడ్జెట్లో డబ్బులు కేటాయించలేదు

## రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణకు నిధులు సున్నా

## తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం సరికాదు

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పేరు ప్రస్తావించకపోవడం ఒక్క రూపాయి కేటాయించకపోవడం ఎంతవరకు సమంజసం అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డాడు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ వికసిత భారత్ అంటూ ఉదరగొడుతూ నరేంద్ర మోడీ 10 ఏళ్లు ప్రధానిగా 2015 మార్చ్1 బడ్జెట్ నాటికి దేశ అప్పు 62 లక్షల కోట్లు అండగా పదేళ్ల లో ఎన్ డీ ఏ సాధించిన ప్రగతి 1,80,000కోట్లు అని ఎద్దేవా చేశారు.కేంద్ర బడ్జెట్ బీహార్ రాష్ట్ర బడ్జెట్ గా కనపడుతోంది దేశ జీ డీ పీలో5శాతం సమకూర్చుతున్న తెలంగాణ కు నిధుల కేటాయింపుల్లో వివక్ష చూపారు అన్నారురాష్ట్ర విభజన హామీలు బయ్యారం ఉక్కు కర్మాగారం, ఐ ఐ ఎం, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ బడ్జెట్ లో ఉసే లేదు అన్నారుతెలంగాణ ప్రజల హక్కులు కాపాడేందుకు రాజకీయాలు అతీతంగా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రం తో సన్నిథంగా ఉంటు రాష్ట్రానికి నిధుల సాధన కోసం కృషి చేస్తున్న బడ్జెట్ లో తెలంగాణకు మోంది చెయ్యి చూపారు అన్నారుబీ ఆర్ ఎస్ బీజేపీ మధ్య సఖ్యత లేకపోవడం తో పదేళ్లు తెలంగాణ ప్రజలు తమ హక్కులు కోల్పోయారు.రింగ్ రోడ్డు,రే డియల్ రోడ్లు, మెట్రో రైలు, మూసి పునరుద్ధరణ పథకం ప్రాజెక్టుల కోసం 1లక్ష 63 వేల నిధుల కోసం ప్రతిపాదనలు పంపితే ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసింది అన్నారుపసుపు బోర్డు ఏర్పాటు చేసుకున్న బడ్జెట్ లో కేటాయింపులు లేవు అన్నారుఆర్మూర్ నుండి అదిలాబాద్ రైల్వే లైన్ ఏర్పాటు చేస్తే ఢిల్లీ ప్రత్యామ్నాయ మార్గం అయితదిప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు జాతీయ హోదా కల్పించకపోవడం తో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది.యూపీ ఏ ప్రభుత్వ హయాంలో శంషాబాద్ ఏర్పోర్ట్ చేసినం.. ప్రస్తుత ప్రభుత్వం వరంగల్ ఏర్పాటుకూడా ఏర్పాటు చేయకపోవడం ఏమిటి అని పేర్కొన్నారుబడ్జెట్ లో తెలంగాణ అనే పదమే ఉచ్చరించకపోవడం తో దేశంలో తెలంగాణ రాష్ట్రం ఉన్నదనే కనీసఆలోచన అయిన కేంద్రానికి ఉన్నదా.. అని అనుమానం వస్తుంది. అని మండిపడ్డాడుపీ ఏం ఆవస్ యోజన కింద గతంలో రు.30,171 కోట్లు కేటాయించి, ఈ ఏడాది 10 వేల కోట్లు తగ్గించారు.రైతులను రుణ విముక్తులను చేసేందుకు యూ పీ ఏ హయాంలో జాతీయ స్థాయిలో రు.70 వేల కోట్లు మంజూరు చేసి, లక్ష రూపాయలు రుణమాఫీ చేసింది.తెలంగాణ రైతులను రుణ విముక్తులను చేసేందుకు 21 వేల కోట్లు కేటాయించింది.రైతులను రుణ విముక్తులను చేసిన రాష్ట్రానికి కనీసం సహకారం అందించాల్సి న బాధ్యత కేంద్రానికి లేదా అని ప్రశ్నించారు.ఉపాధి హామీ నిధులు గతేడాది నిధులు కేటాయించారు. గ్రామీణ నిరుపేద వ్యవసాయ కూలీలు ఉపాధికి నిధులు పెంచకపోవడం ప్రధాని నరేంద్ర మోడీకి నిరుపేదల పై ఉన్న వివక్ష తెలుస్తోంది. మూసి పునరుజ్జీవం కు అనుకూలం అని చెప్తున్న బీజేపీ మంత్రులు కనీసం నిధులు కేటాయించలేకపోయారు.కేంద్ర బడ్జెట్ బీహార్ రాష్ట్ర బడ్జెట్ గా గోచరిస్తుంది. బడ్జెట్ పై వాస్తవాలు మాట్లాడాలి అన్నారు రైతులకు, రైతు కూలీలకు అండగా నిలువాలి.బీజేపీ నాయకుల్లో సానుకూల దృక్పథం కొరవడింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శనాత్మక కోణంలోనే చూస్తున్నారు.మెట్రో రైలు ఎంత ప్రదానమైనదో మంత్రి కిషన్ రెడ్డి కి తెలియదా..ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు తో అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ కు గుర్తింపు వచ్చింది.మామిడి ప్రోత్సాహానికి మామిడి బోర్డు ఏర్పాటు చేయాలి.రైతులకు అండగా నిలువాలి.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బడ్జెట్ లో నిధులు కేటాయించాలని కోరారు.సిట్టింగ్ ఎమ్మెల్సీ గెలుస్తాం అని పేర్కొన్నారుతెలంగాణ రాష్ట్రంలో 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసినం. అన్నారుప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..కేంద్ర బడ్జెట్ పై తెలంగాణకు నిధులు కేటాయించక పోవడం పై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాం..రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న నిధులు తీసుకు రాలేకపోయారు.కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానిగా ఉన్నప్పటి నుండి ఏ రాష్ట్రంలో ఎన్నికలు ఉంటే ఆ రాష్ట్రానికి నిధులు కేటాయిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రానికి నిధుల కేటాయింపులో అన్యాయం జరిగినా బీ ఆర్ ఎస్ ,బీజేపీ నోరు మెదపడం లేదు అన్నారుకేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి నిధుల కేటాయింపుల్లో వివక్ష పై జగిత్యాల జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 3న నిరసన కార్యక్రమం చేపడుతున్నామని, జిల్లా లోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పోలాస నందయ్య బండ శంకర్, జున్ను రాజేందర్ దుర్గయ్య కొత్త మోహన్ మన్సూర్, రమేష్ రాధా కిషన్ రావు,మామిడిపల్లి మహిమలు ని శాంతి రెడ్డి భీమ సంతోష్ తదితరులు పాల్గొన్నారు



## తుంగూరులో సహకార సంఘం

### ఏర్పాటుకు ఎంపీ చొరవ...

### జిల్లా కలెక్టర్ కు ఉత్తరం ..

### ధన్యవాదములు తెలిపిన నాలుగు గ్రామల రైతులు ప్రజలు...

*ప్రభాతవార్త బీర్పూర్..*

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని తుంగూరు గ్రామంలో చుట్టుప్రక్కల నాలుగు గ్రామాలను కలుపుతూ రైతులకు సౌకర్యార్థం తుంగూరు గ్రామంలో సహకార సంఘం ఏర్పాటు చేయాలని బీర్పూర్ మండల బిజెపి సభ్యులు, రైతుల ద్వారా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ద్వారా 27వ తేదీ సోమవారం రోజున గౌరవనీయులు ఎంపీ శ్రీ ధర్మపురి అరవింద్ కి వినతి పత్రం పంపించగా సహకార సంఘం ఏర్పాటుకు చొరవ తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్ కు ఉత్తరం పంపిస్తూ తక్షణం స్పందించినట్టు బీర్పూర్ మండల బిజెపి అధ్యక్షులు ఆడేపు నర్సయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ4 గ్రామాలతో కలిపి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (శితిదిళీ) ఏర్పాటు చేయాలంటూ రైతుల తరఫున బిజెపి మండల సభ్యులు, రైతులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ద్వారా ఇచ్చిన వినతిపత్రం కు స్పందించి సహకార సంఘం ఏర్పాటుకు కు చొరవ తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్ గారికి లెటర్ ద్వారా తెలియపరచిన గౌరవ నిజామాబాద్ ఎంపీ శ్రీ ధర్మపురి అరవింద్ కి , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి కి తుంగూరు, కండ్లపెల్లి, మంగేళ రంగసాగర్, గ్రామ రైతులు తరపు నబిజేపీ బీర్పూర్ మండల సభ్యులు తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు తెలిపారు.



# జగిత్యాల వార్త

## గ్రామ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త*

జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ కండ్ల పెల్లి హైదరాపల్లె గ్రామాలలో గ్రామ సమన్వయ కమిటీ సమావేశం ఆదివారం రోజున నిర్వహించారు ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ కేంద్ర



ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా అని ప్రశ్నించారు ఇది కేంద్ర బడ్జెట్ లా లేదు అని కేవలం మూడు నాలుగు రాష్ట్రాల బడ్జెట్ లాగా ఉంది తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు 8 మంది ఎంపీలు ఉండి ఏం సాధించారని ప్రశ్నించారు కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తెచ్చింది అక్షరాల గుండు సున్నా అని రెండు జాతీయ పార్టీలు బిజెపి కాంగ్రెస్ తెలంగాణ ప్రయోజనాలు కాపాడటంలో దారుణంగా విఫలమయ్యాయని తెలిపారు కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే విధంగా కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని బిజెపి కాంగ్రెస్ మోసపూరిత హామీలపై ప్రశ్నించే గొంతుగ ప్రజల పక్షాన పోరాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో రూరల్ మండలం అధ్యక్షుడు ఆనందరావు సీనియర్ నాయకులు గంగారెడ్డి,రాజన్న అంజయ్య,కొల గంగా రావు ప్రభాకర్ రావు అది రెడ్డి సత్యం రావు రాములు గంగారెడ్డి మహిళా లు దుబవ్వ కవిత పద్మ,మమత పుష్ప యూత్ నాయకులు హరీష్ రాజేష్ సాయి మహేందర్ అజయ్ నరేష్ రవి బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి .

### .కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

*రాయికల్ ప్రభాతవార్త*

:క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.రాయికల్ పట్టణంలోని సాదే భీమ్ క్రీడా మైదానంలో రాయికల్ క్రికెట్ లీగ్ సీజన్ 3 ముగింపు కార్యక్రమం ఆదివారం అట్టహాసంగా జరిగింది.ఫైనల్ మ్యాచ్ ఎద్దండి దివాకర్,కాటిపల్లి రాంరెడ్డి మధ్య ఉత్కంఠంగా జరిగిన పోటీలో కాటిపేల్లి రాంరెడ్డి టీం ఘనవిజయం సాధించింది.ఆర్పిఎల్ ఫ్రాంచెస్, ప్రెస్ క్లబ్ స్నేహపూర్వక మ్యాచ్లో ప్రెస్ క్లబ్ టీం విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ యువతను చెడు అలవాట్లకు పోకుండా క్రీడలు పై ఆసక్తి పెంచేందుకు క్రీడా పోటీలను నిర్వహించిన ఫ్రాంచెస్ నిర్వాహకులను అభినందించారు.ఆర్ పి ఎల్ నిర్వాకులు మ్యాకల రమేష్,ఎద్దండి దివాకర్, కొయ్యడి మహిపాల్ రెడ్డి,ఎలిగేటి అనిల్,కాటిపెల్లి రామ్ రెడ్డి,కల్లెడ ధర్మపురి,బత్తిని నాగరాజు,మోర రామ్మూర్తి,వ్యాయామ ఉపాధ్యాయులు బత్తిని భూమయ్య, పాత్రికేయుల ఫ్రాంచెస్ ఇందూరి గంగాధర్,పాత్రికేయులు నాగమల్ల శ్రీకర్,సింగిడి శంకరయ్య,బొంగోని శ్రీనివాస్,మచ్చ శేఖర్, రమణ,ముజాఫర్,గుర్రాల వేణు,వాసవి రవి,జగన్, ఎనుగంటి రవి,శ్యామ్,రషీద్,షాకీర్,శ్రీనివాస్, జితేందర్,కృష్ణ,రాజు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్‌లో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం

## గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్

మహాముత్తారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఆదివాసీలకు ఎలాంటి కేటాయింపులు పెంచకుండా, గత బడ్జెట్ లో కేటాయించిన దాని కంటే మరింత తక్కువ కేటాయింపులు చేసిందని, ఈ బడ్జెట్ ఆదివాసీల అభివృద్ధిని మరిచిన బడ్జెట్ అని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్ )సంఘం ఆదివారం ప్రకటనలో ఆరోపించింది. పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపుల్లో గతంలో ఎన్నడు లేని విధంగా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణఆదివాసీ గిరిజన సంఘం(టీఏజీఎస్ ) జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ ప్రకటనలో తీవ్రంగా ఆరోపించారు. వికసిత్ భారత్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం గిరిజనులను మరింత పేదరికంలో నెట్టే విధంగా బడ్జెట్ కేటాయింపులున్నాయని విమర్శించారు. మొత్తం 50, 65, 345 కోట్ల బడ్జెట్ లో, దేశ గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా కేటాయింపులు చేయాల్సిన 7 శాతం ప్రకారం గిరిజన సబ్ ప్లాన్ కు 3,54,574 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం 1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి గిరిజనులకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు గత ఏడాది 13,000 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్ లో అదనంగా కేవలం 1925 కలిపి 14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పోరేట్లు, బడా కాంట్రాక్టర్లు, ధనవంతుల ప్రయోజనాలకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేసిందని అన్నారు. ఉన్నత విద్యలో గిరిజన విద్యార్థులను మరింత ప్రోత్సహించాల్సిన కేంద్ర ప్రభుత్వం గతేడాది 240 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది కేవలం 2 కోట్లు మాత్రమే కేటాయించడం దేనికి సంకేతమో కేంద్రం ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు గతేడాది 440కోట్లు కాగా ఈ ఏడాది 313కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు గతేడాది 2432 కోట్లు కేటాయించగా ఏడాది 30 కోట్లు మాత్రమే అదనంగా పెంచి చూపించారన్నారు. దేశంలో గణనీయంగా పెరుగుతున్న గిరిజన విద్యార్థుల సంఖ్యతో పోల్చుకుంటే ఇవి ఏమాత్రం సరిపోవని ఆందోళన వ్యక్తం చేశారు. అర్థంపర్థం లేని పథకాల పేర్లు పెట్టి గిరిజనులను మాయ చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ధరిత్రి ఆబాజన్ జాతీయ గ్రామ్ వికాస్ అభ్యాన్ పథకానికి గతేడాది కేటాయించిన 500 కోట్లు ఖర్చు చేయకుండానే ఈ ఎడాది ఏకంగా 2000 కోట్లకు పెంచిందని అన్నారు. రాజ్యాంగబద్ధంగా 275(1) అధికరణ ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత



గిరిజనుల అభివృద్ధికి గ్రాంట్ గా ఇవ్వాల్సిన నిధులను సైతం పెంచకపోవడం దుర్మార్గమని ఆరోపించారు. దీనికి గతేడా 1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా అదనంగా కేటాయించలేదని వాపోయారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా ఎన్నికల ముందు హడావిడిగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో గిరిజన యూనివర్సిటీని నిర్మించి ప్రారంభిస్తామని ప్రకటించారు. కానీ ఈ బడ్జెట్ లో ఆంధ్ర, తెలంగాణ యూనివర్సిటీలకు కలిపి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా గిరిజనులను మోసం చేసిందని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు హక్కుగా కేటాయింపులు చేయాల్సిన గిరిజన సబ్ ప్లాన్ లో సైతం గిరిజనుల అభివృద్ధికి ఏమాత్రం సంబంధంలేని వాటిలో భారీగా కేటాయింపులు చూపడం అన్యాయమన్నారు. దేశవ్యాప్తంగా గిరిజన తెగల్లో పెరుగుతున్న నిరుద్యోగాన్ని రూపుమాపే విధంగా చిన్న పరిశ్రమలు, స్కిల్ డెవలప్మెంట్, ఉపాధి వంటి రంగాల్లో నిధులను అధికంగా కేటాయించకపోవడం అన్యాయం అని మండి పడ్డారు. గిరిజనుల్లో పేదరికం, అనారోగ్యం రోజు రోజుకు పెరుగుతోందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసిన తరుణంలో కూడా ఉపాధి హామీ పథకం, ఆరోగ్యం వంటి కీలక రంగాల నిధుల్లో కోత పెట్టడం కేంద్ర బిజెపి ప్రభుత్వం యొక్క బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని తీవ్రంగా ఆరోపించారు.

## లక్ష డప్పులు వేల గొంతుకల మహా ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ

మహాదేవపూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



మహదేవపూర్ మండల ప్రెస్ క్లబ్ ఆవరణలో గ్రామంలో లక్ష డప్పులు వేల గొంతుకలు మహా ప్రదర్శన ఈనెల 7వ తేదీన జరగబోతున్న మహా ప్రదర్శన పోస్టర్ ను ఎమ్మార్పీఎస్ మహాదేవపూర్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ మహాదేవపూర్ లో ఆవిష్కరించారు. ఎస్సీల వర్గీకరణ ధ్యేయంగా జరుగుతున్న మహా ప్రదర్శనలు విజయవంతం చేసుకుని వర్గీకరణ అయ్యేవరకు నిరంతరం పోరాడితేనే ఉంటామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 7వ తేదీ లోపే వర్గీకరణ అమలు చేయాలని ఆ ప్రదర్శనలు ఆనంద ఉత్సవంతో మహా ప్రదర్శన విజయవంతం చేసుకునే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, లేని పక్షంలో లక్షలాది డబ్బులు చావు డప్పు లై మొగుతాయని బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు జిల్లాల నాగరాజు, మండల యువసేన అధ్యక్షులు మంథని రవితేజ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య, తూటిచెర్ల దుర్గయ్య, శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదిలో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

### ప్రధానోపాధ్యాయులు చీర్ల తిరుపతి రెడ్డి

మల్హార్ రావు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

తాడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 202425 విద్యా సంవత్సరం పదవ తరగతిలో 100 ఉత్తీర్ణతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీర్ల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ రూపొందించిన ప్రణాళికకు అనుగుణంగా పదవ తరగతిలో నిర్ణీత సమయానికి సిలబస్ పూర్తి చేయడం జరిగిందని ప్రస్తుతం రివ్యూ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదే విధంగా విద్యార్థినీ విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అల్పాహారం అందిస్తూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. వివిధ సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టి సాధించి ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## ముగిసిన దేశీ తరగతులు

### ఘనంగా వీడ్కోలు సమావేశం

మల్హార్ రావు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ పరిధిలో గల ఐదు మండలాల ఎరువుల డీలర్ల శిక్షణ కార్యక్రమమైన దేశీ తరగతులు ఆదివారంతో ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ అధ్యక్షతన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో తరగతుల నిర్వాహకులు నారాయణ, ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని మల్హార్ రావు, కాటారం, మహాదేవ్ పూర్ మరియు మహా ముత్తారం మండలాల 40 మంది ఎరువుల డీలర్లతో ఏర్పాటు చేసిన దేశీ తరగతులు 48 వారాలపాటు విజయవంతంగా పూర్తి చేసుకోవడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా శిక్షణలో పాల్గొన్న డీలర్లకు వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాల గురించి క్షేత్రస్థాయి తరగతులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. తద్వారా ఎరువుల డీలర్లు వివిధ రకాల పంటల సాగులో అనుసరించవలసిన సాగు పద్ధతులను నేర్చుకోవడం జరిగిందని ఇట్టి అనుభవం ఎరువులు మరియు పురుగుమందుల విక్రయ సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. శిక్షణ పొందిన డీలర్లకు పరీక్ష అనంతరం ఉత్తీర్ణులైన డీలర్లకు డిప్లమా సర్టిఫికెట్ అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ శ్రీనివాస్ మరియు డీలర్లు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## రమ్య వివాహానికి పుస్తే మట్టలు అందజేసిన ట్రస్టు సభ్యులు

మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త



ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఎం వై ఏ యూత్ సహకారంతో 68 వ పేదింటి మహిళ పెళ్ళికి పుస్తె మట్టెలు అందజేతమెట్ పల్లి పట్టణంలోని ఇందిరానగర్ లో నివసిస్తున్న పేదింటి మహిళ రమ్య వివాహానికి పుస్తె, మట్టెలు మరియు పట్టు చీరను ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఎంవైఏవారి సహకారంతో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్ వన్నెల రాము, చిలమంతుల మహేష్, చిలమంతుల మధు బాజోజి చారి, కమటం రాముకుమార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృత కుటుంబాలకు మాజీ ఎంపిపి పరామర్శ

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

కాటారం మండల కేంద్రంలోనీ గారేపెల్లిలోగ ల సర్దార్ పాన్ షాప్ వారి సోదరుడు సబ్దర్ శనివారం రాత్రి గుండె పోటుతో మరణించారు. కాగా కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి సబ్దర్ పార్థివ దేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. క్లిష్ట సమయంలో మనోధైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని సర్దార్ తో అన్నారు. అలాగే శ్రీపాదకాలనీలో నివాసం ఉంటున్న పురోహితుడు కృష్ణమోహన్ తండ్రి సత్యనారాయణ వృద్ధాప్య అనారోగ్య కారణాలతో శనివారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకొని కాటారం మాజీ ఎంపీపీ సమ్మయ్య వారి ఇంటికి వెళ్లి కృష్ణ మోహన్ తండ్రి పార్టీవ దేహంకీ నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. పరామర్శలో గద్దె సమ్మిరెడ్డి, మహమ్మద్ అజీద్, ఆత్మకూరి కుమార్ యాదవ్, మహమ్మద్ సలీమ్, పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించిన పోలీసులకు ఎస్పీ అభినందన

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పోలీస్ క్రీడల్లో రాణించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసులకు ఎస్పి శ్రీ కిరణ్ ఖరే ।శిళీ అభినందకరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో భూపాలపల్లి జిల్లా పోలీసులు సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఆర్ పోలీసు కానిస్టేబుళ్ల శశిధర్, రమీజ్ హుస్సేన్ బాస్కెట్ బాల్ ఈవెంట్లో క్యాన్స్య పథకం పతకాన్ని గెలుచుకోగా, ఆదివారం ఎస్పి కిరణ్ ఖరే విజేతలను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వధూవరులను అశీర్వదించిన పుట్ట మధు

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారేపల్లికి చెందిన బెల్లంకొండ సరోజన రామన్న పుత్రుడు విష్ణు కృష్ణవేణి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆశీర్వదింపజేశారు. నూతన వదూవరులకు ఈసందర్బంగా శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు రామిల్ల కిరణ్తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## గంగపుత్ర సంఘం నూతన కమిటీ ఎన్నిక

తంగళ్ళపల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి గ్రామ గంగపుత్ర సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. గంగపుత్ర సంఘం అధ్యక్షునిగా ఇటికల పోచయ్య, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా ఇటుకల శ్రీనివాస్, కోశాధికారి గా ఇటుకల దేవరాజు, కార్యవర్గ సభ్యులు గా ఇటికల రాజు, ఇటికల నరేందర్, ఆశోక్, మల్లేషం, మహేందర్, రవి, శంకర్, రమేష్, రాజనర్సు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పోచయ్య మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## బీసీలు అధికారం కోసం కష్టపడాలి

మండల బీసీ సంఘం అధ్యక్షుడు కరుణాకర్..



**తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త...**తంగళ్ళపల్లి మండలంలోని పలు గ్రామాలకు జాతీయ బీసీ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షులను జిల్లా అధ్యక్షులు దండు వినోద్ సమక్షంలో నియమించినట్లు మండల బీసీ సంఘం అధ్యక్షుడు ఎగుర్ల కర్ణాకర్ తెలిపారు. ఈ మేరకు పలు గ్రామాలకు గ్రామ శాఖ అధ్యక్షులను నియమించి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎగుర్ల కరుణాకర్ మాట్లాడుతూ బీసీల న్యాయమైన హక్కుల సాధన కోసం బీసీలంతా తెగించి పోరాడితేనే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. అధికారం కోసం బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి కష్టపడి పని చేయాలన్నారు. పోరాటంతో ఏదైనా సాధించవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం గౌరవ అధ్యక్షులు ఎగుర్ల ప్రశాంత్, యువజన సంఘం మండల అధ్యక్షులు గణాధి కిషన్, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువతి వివాహానికి మంచాల వితరణ

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట



మండలంలోని వెల్జీపూర్ గ్రామంలో పేద కుటుంబమైన జక్కుల బాబు యాదవ్ మాధవిల పుత్రికా శ్రీజ అనిల్ వివాహానికి బిటిఆర్ వ్యవస్థాపకుడు తిరుపతి రెడ్డి టేకు మంచాలు అందించారు .ఆదివారం వధూవరులను ఆశీర్వదించి 10 వేల రూపాయల విలువ గల వస్తువులను అందించారు . పేద కుటుంబాలకు ఎల్ల వేళలా నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు . ఈ కార్యక్రమంలో బొల్లారం ప్రసన్న , చిట్టాల శ్రీనివాస్ , జక్కుల శ్రీనివాస్ , బొల్లారం పర్శరాములు , గజ్జల శ్రీనివాస్ , జక్కుల బాలయ్య , సుదగోని సంతోష్ , జక్కుల తిరుపతి , జక్కుల శ్రీనివాస్ , నరిగే శ్రీనివాస్ , వెలిచాల శ్రీనివాస్ ఉన్నారు .

## పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వరూప



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త** సిరిసిల్ల కాంగ్రెస్ మహిళ పట్టణ అధ్యక్షురాలుగా వేలుమల స్వరూప నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం పట్టణ మహిళా అధ్యక్షురాలుగా నియామక పత్రాన్ని స్వరూపకు అందజేశారు. సందర్భంగా స్వరూప మాట్లాడుతూ పట్టణ అధ్యక్షులుగా నియమాగానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపే దానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత తదితరులు పాల్గొన్నారు

## బడ్జెట్ ను సవరించి సంక్షేమానికి నిధులు కేటాయించాలి

సిఐటియు జిల్లా కార్యదర్శికోడం రమణ



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కార్మిక సంక్షేమాని ప్రతిపాదించకపోవడం తో అన్యాయం జరిగిందని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ అన్నారు. ఆదివారం సిఐటి ఆధ్వర్యంలో బడ్జెట్ పై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోడం రమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా బడ్జెట్ ను సవరించి కార్మికులకు సంక్షేమానికి బడ్జెట్ ని రూపొందించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల లో మెగా చేనేత క్లస్టర్ కార్మికులకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి , అన్నల్దాస్ గణేష్ , సూరం పద్మ , సిరిమల్ల సత్యం , కుమ్మరి కుంట కిషన్ , ఒగ్గు గణేష్ , జిందం కమలాకర్ , బత్తుల రమేష్ , గడ్డం రాజశేఖర్ , జగదీష్ , దేవరాజు , ఇస్తారి , రాజు తదితరులు పాల్గొన్నారు..

## చేనేత కళాకారుడికి అరుదైన గౌరవం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణానికి చెందిన చేనేత కళాకారుడు వెల్తి హరిప్రసాద్ కు అరుదైన గౌరవం దక్కింది. చేనేత రంగంలో హరి ప్రసాద్ కళా నైపుణ్యంతో బుల్లి మగ్గం, అగ్గిపెట్టెలో చీరే, దబ్బంలో ఇమిడి చీరే, జి20 లోగో, ఎంతోమంది నాయకుల చిత్రపటాలను చేనేత వస్త్రాలపై రూపొందించాడు. న్యూజిలాండ్ ప్రధానితో ప్రశంసలు అందుకోవడం, మంకీ బాత్ లో ప్రధానమంత్రి మోడీ ప్రశంసల పొందడం జరిగింది ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసర్చ్ యూనివర్సిటీ శనివారం హరి ప్రసాద్ కి డాక్టరేట్ ప్రధానం చేశారు. ఆదివారం పలువురు హరిప్రసాద్ అభినందించారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004,2005 విద్యా సంవత్సరం లో పదవ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది . ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొని వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు .అనంతరం విద్యార్థులు వారి అనుభవాలను, చేసిన అల్లరిని గుర్తు చేసున్నారు . గత రోజులే బాగున్నాయని బడి దోస్తులే జీవితకాల దోస్తులని అన్నారు. ఉపాద్యాయులు మాట్లాడుతూ ఒక్కొక్క విద్యార్థి ఒక్కో రంగాన్ని ఎంచుకొని మంచి బాటలో వెళ్లడం శుభ సూచకం అన్నారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి , మహేందర్ రావు, శర్మ, శ్రీనివాస్ , కత్తి పర్శరాం , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట

ఈ నెల 7 న స్థానిక వైశ్య భవన్ లో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తామని ఏ ఈ పేర్కొన్నారు . తంగళ్లపల్లి సెస్ సబ్ డివిజన్ పరిధిలో వున్న తంగళ్లపల్లి, ఇల్లంతకుంట మండలాలకు చెందిన సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ (దినిళీళీ) విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి వేదికను యేర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు . విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక॥ ( దిబిళినీ॥), నిజమాబాద్, ఛైర్ పర్సన్ శ్రీ ఇ. నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికకు పైన తెలిపిన మండలాలలోని విద్యుత్ వినియోగదారులు హాజరై వారి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు .

## తెలంగాణపై కేంద్రం చిన్న చూపు

గంభీరావుపేట,ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపిందని ప్రజాబంధు రాష్ట్ర జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆరోపించారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అ న్యాయం జరిగిందని విమర్శించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తెలంగాణపై ప్రేమ చూపలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అందరికీ సమాన వాటాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ వ్యాఖ్యలను వ్యాఖ్యానించారని మరి తెలంగాణ ప్రజలు దేశంలో మనుషులు కారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి రాష్ట్రానికి ఏమి తేలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్ష చూపడం అన్యాయమని పేర్కొన్నారు.

## కార్పొరేట్లకు దోచిపెట్టె బడ్జెట్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా ఉందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి విమర్శించారు. ఆదివారం సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పసర పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వెంకటరెడ్డి హాజరై బడ్జెట్ పై మాట్లాడారు. రైతు వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు .రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్న ఇంతవరకు బడ్జెట్లో ఊసలేదని విమర్శించారు. భీమ రంగంలోపటికీ 100 విదేశీ పెట్టబడులను ఆహ్వానించడం ద్వారా ఎల్ఐసి లాంటి భీమ సంస్థలు నష్టపోతాయని ఇది దేశ ప్రజలకి తీరని నష్టమని అన్నారు. 50 లక్షల కోట్ల బడ్జెట్లో అత్యధిక భాగం కార్పొరేట్లకు అను కూలంగా ఉందని విద్య ఉపాధి అవకాశాలకు సరైన నిధులు కేటాయింపు లేదని దేశం వృద్ధి చెందాలంటే ఎనిమిది శాతం జీడీపీ సాధించినప్పుడు మాత్రమే అభివృద్ధిలో కొనసాగుతుందని అన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచే విధంగా బడ్జెట్ లేదని ద్రవ్యోల్బణం పెరిగి సామాన్యుడిపై ప్రత్యక్ష పరోక్ష బారాలు పడి ధరలు ఆకాశానంటే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణ బిజెపి నుండి 8 మంది పార్లమెంటు సభ్యులు ఉన్న తెలంగాణ రాష్ట్రానికి ఒరిగేది ఏమీ లేదని బీహార్ బడ్జెట్ గా ఉందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక బడ్జెట్ కు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల్ల చిట్టిబాబు. మండల కమిటీ నాయకులు గుండు రామస్వామి , కొట్టే కృష్ణారావు, అంబాల పోషాలు, మంచాల కవిత, శాఖ కార్యదర్శి శ్రీరామోజు సువర్ణ, సామ మహేష్, చల్ల పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

## పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐ కి సన్మానం

మెట్పల్లి, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం అందజేసే ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికైన మెట్పల్లి సీఐ నిరంజన్ రెడ్డిని మెట్పల్లి పెయింటర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏశమేని గణేష్ ఆధ్వర్యంలో పూల బొకే ,శాలువాతో ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెయింటర్స్ ,పీఓపీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు బిజనపెల్లి మనోహర్ ,క్యాషియర్ మాతంగి శ్రావణ్, కార్యదర్శి మారంపల్లి రాజా శేఖర్, మొండెద్దుల అనిల్,జనగాం నర్సింహులు,ఓడల రాకేష్ పాల్గొన్నారు.

## ఘనంగా విజయ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త



విజయ సాయి సెంట్రల్ హై స్కూల్ లో శనివారం రాత్రి అనివర్సరీ డే వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ నిరంజన్ రెడ్డి ఎంఈఓ చంద్రశేఖర్ లు పాల్గొన్నారు అనంతరం సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల గౌరవంగా మెదలాలని విద్యలో నైపుణ్యం సాధించి ఉన్నత స్థానాలు ఎదగాలని దురాలవాట్లకు లోను కావద్దని ఉన్నత స్థానాలకు చేరి తల్లిదండ్రుల కు గురువులకు మంచి పేరు తేవాలని అన్నారు . ఎంఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి విద్యలో నైపుణ్యత సాధించి ఉన్నత స్థానాలకు చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక నృత్యాలు ఆటపాటలతో చూపరులను కనువిందు చేశారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ కరస్పాండెంట్ పుల్ల ప్రదీప్ గౌడ్ డైరెక్టర్ శ్రీరామ్ భూపాల్ గౌడ్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## కరాటే మాస్టర్ రమేష్‌కు ప్రశంసా పత్రం అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త



ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే, స్పోర్ట్స్ అసోసియేషన్ కరాటే మాస్టర్ ఆల్లె రమేష్ కు కరీంనగర్ కమిషనరేట్ సిపి అభిషేక్ మహంతి చేతుల మీదుగా ప్రశంస పత్రం, మెమొంటో అందుకున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు 5 రోజుల పాటు నిర్వహించిన 3 వ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో కరాటే విభాగం లో ఆఫీసియల్ రేఫరీగా విజయవంతంగా విధులు నిర్వహించినందుకు గాను కోరుట్ల పట్టణానికి చెందిన ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అండ్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ కోచ్ జగిత్యాల జిల్లా సెక్రటరీ ఆల్లె రమేష్ గారిని పోలీసు హెడ్ క్వార్టర్స్ లో 1వ తేది శనివారం రోజున అందరి సమక్షంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ సిపి అభిషేక్ మోహంతి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సీపీ అభిషేక్ మొహంతి గారు మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి కరాటే మాస్టర్లు రిఫరీ , జడ్జిగా వచ్చినందుకు గాను పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున విజయవంతంగా పూర్తి చేసిన అందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జనార్దన్ రెడ్డి, కరాటే అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ వసంత్ కుమార్, సీనియర్ కరాటే మాస్టర్ మన్నన్ తో పాటు పలువురు డిఎస్పీలు, సీఐ లు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ పంపు స్థల తీర్మానాన్ని నిలిపివేయాలంటూ రైతుల ధర్నా

కథలాపూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 2

కథలాపూర్ మండలంలోని గంభీర్ పూర్ పి ఏసి ఎస్ ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన పెట్రోల్ పంపు స్థల తీర్మానాన్ని నిలిపివేయాలంటూ గంభీపూర్ రైతులు తండ్రియాల ఎక్స్ రోడ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు కాగా గత కొద్ది రోజుల క్రితం పెట్రోల్ పంపు నిర్మాణానికి ఫ్యాక్స్ చైర్మన్ దాసరి గంగాధర్ తన 15 గుంటల భూమిని రెండు లక్షల 80 వేలకు ధర నిర్ణయించి అమ్మి వేశారు కాగా అక్కడ ఉన్న ధర కంటే అధిక ధరకు స్థలాన్ని అమ్మారని ఆ పెట్రోల్ పంపు తీర్మానాన్ని నిలిపివేస్తూ దానికి సంబంధించిన డబ్బులను త్వరగా కట్టేయాలని గంభీర్ పూర్ ప్రాథమిక సహకార కేంద్రంలో అవినీతి జరుగుతుందని చైర్మన్ దాసరి గంగాధర్ పై 9 మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానాన్ని అధికారులకు అందజేశారు ఆయనను తొలగిస్తూ



పెట్రోల్ పంపు స్థల నిర్మాణాన్ని నిలిపివేయాలని దానికి సంబంధించిన డబ్బులను కట్టే తేదీ తమకు చెప్పాలంటూ రైతులు డిమాండ్ చేశారు కాగా ఈ సమస్యను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు రైతులు ఫోన్ ద్వారా సమాచారం అందించారు ఈ విషయమై స్పందించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రైతుల ఇష్టం ప్రకారమే అన్ని చేద్దాం అని తమకు అనువైన స్థలాన్ని పెట్రోల్ పంపు నిర్మాణానికి ఖరారు చేద్దామని హామీ ఇచ్చారు ఈ విషయమై డి సి ఓ మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఇట్టి విషయమై పూర్తిస్థాయి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు కాగా ఫ్యాక్స్ చైర్మన్ దాసరి గంగాధర్ వివరణ ఇస్తూ పిఏసిఎస్ డైరెక్టర్ల ఆమోదం మేరకు ప్రతి పని చేశానని రైతులకు ఇష్టం లేని ఏ పని చేయనని కేటాయించిన స్థలాన్ని నిలిపివేస్తూ దానికి సంబంధించిన డబ్బులను తిరిగి ఇచ్చే దానిపై మాట్లాడదామని రైతులను ప్రాథమిక సహకార కేంద్రానికి రమ్మని చెప్పానన్నారు కానీ తనని గ్రామపంచాయతీ వద్దకు పిలవడంతో ప్రాథమిక సహకార కేంద్రానికి సంబంధించిన విషయం ఇక్కడే మాట్లాడుకుందామని తమకు ఇష్టానుసారం చేస్తానని చెప్పినా రైతులు ధర్నా నిర్వహించారని పేర్కొన్నారు

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

మేడిపల్లి, ప్రభాతవార్త



మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామంలో శాంతి పిల్లల హాస్పిటల్ గొల్లపల్లి రోడ్డు జగిత్యాల వారి ఆధ్వర్యంలో డాక్టర్ కల్లెం దీపక్ రెడ్డి పిల్లల వైద్య నిపుణులు 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు ఆరోగ్యం పై అవగాహన, ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని తాజా మాజీ సర్పంచ్ గడ్డం నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది పిల్లలకు వైద్య పరీక్షలు చేసి, పిల్లల తల్లిదండ్రులకు పిల్లల పై పలు సూచనలు, సలహాలు కల్పించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ లు మారంపల్లి శంకర్, తిపిరెడ్డి లింగన్న, బిజెపి సీనియర్ నాయకులు ఎస్.ఎన్ రెడ్డి, ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులు జగదీశ్వర్ రెడ్డి, భీమరాజు, రమేష్, మాజీద్, సంజీవ్, ప్రసాద్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కళాకారుడికి అరుదైన గౌరవం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణానికి చెందిన చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ కు అరుదైన గౌరవం దక్కింది. చేనేత రంగంలో హరి ప్రసాద్ కళా నైపుణ్యంతో బుల్లి మగ్గం, అగ్గిపెట్టెలో చీరే, దబ్బంలో ఇమిడి చీరే, జి20 లోగో, ఎంతోమంది నాయకుల చిత్రపటాలను చేనేత వస్త్రాలపై రూపొందించాడు. న్యూజిలాండ్ ప్రధానితో ప్రశంసలు అందుకోవడం, మంకీ బాత్ లో ప్రధానమంత్రి మోదీ ప్రశంసల పొందడం జరిగింది ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసర్చ్ యూనివర్సిటీ శనివారం హరి ప్రసాద్ కి డాక్టరేట్ ప్రధానం చేశారు. ఆదివారం పలువురు హరిప్రసాద్ అభినందించారు.

## కోరుట్ల ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

కోరుట్ల ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో గౌరవ అధ్యక్షులుగా కల్లూరి భూమేశ్వర్, అధ్యక్షులు: కటుకం రవీందర్, ఉపాధ్యక్షులుగా ఎంఏ, అజీజ్, ప్రధాన కార్యదర్శిగా అన్నం ఓంకారేశ్వర్, సహాయ కార్యదర్శిగా నల్ల శ్రీనివాస్, కోశాధికారిగా సామన్ల సురేష్, కార్యవర్గ సభ్యులుగా ఎల్ల శ్రీను, అందె రవి , చిలక నారాయణ, ఎండి ఆకీర్, జునేద్, ముజీబ్, ముఖ్య సలహాదారులుగా రాజశేఖర్, సలీం, రవి, ముల్క ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



## శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఆత్మీయ కలయిక

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి విద్యాపీఠం జిల్లా అధ్యక్షులు , ప్రముఖ వైద్యులు డాక్టర్ వేముల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ కలయిక 2025 లో పూర్వ విద్యార్థినీ విద్యార్థులు, పూర్వ ఆచార్యులు, పాఠశాల శ్రేయోభిలాషులు మరియు పుర ప్రముఖులు సుమారుగా 100 మంది పాల్గొనగా, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ, ప్రభుత్వ ఉపాధ్యాయులు శ్రీ గోల్కొండ నాగరాజు మాట్లాడుతూ శిశు మందిరం పాఠశాలలు సంస్కృతి సంప్రదాయాలకు నెలవని, వీటిలో చదివిన పిల్లలను నిఖార్సైన దేశ భక్తులుగా తయారు చేస్తూ జాతికి ఉత్తమ పౌరులను అందిస్తుందన్నారు. ఇలాంటి శిశు మందిరం పాఠశాలల అవసరం నేటి సమాజంలో ఎంతో ఉందని, అందరం కలిసి పాఠశాలను మరింత అభివృద్ధి పథంలో నడపడానికి తమ వంతుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానాచార్యులు బండారు కమలాకర్, ప్రస్తుత ప్రబంధకారిణి అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వేముల రవికిరణ్,వనపర్తి చంద్ర మోహన్, సహ కార్యదర్శి ఎలిమిల్ల మనోజ్ కుమార్,కోశాధికారి, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్,సభ్యులు అందె శివ ప్రసాద్, కొండ బత్తిని అమర్ నాథ్, శ్రీమతి పాలెపు సాయి దివ్య,మరియు సమితి కార్యదర్శి శ్రీ చెట్ పల్లి శంకర్, సమితి సభ్యులు మంచాల జగన్, ముదిగొండ రాజేశం, పిస్క రమేష్, ప్రస్తుత ప్రధానాచార్యులు గోపు వెంకటేష్ ఆచార్య బృందం పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ

మేడిపల్లి, ప్రభాతవార్త



మేడిపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ ప్రభుత్వ విప్ వేముల వాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్, ఉమ్మడి మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, నరేష్ రెడ్డి, కుందారపు జలేందర్, మేడిపెల్లి మాజీ సర్పంచ్ బొంగోని రాజగౌడ్, మాజీ సర్పంచులు నర్సయ్య, ఆనందం గంగాధర్,మాజీ ఎంపీటీసీ శంకర్, ప్రధానకార్యదర్శి చేపూరి నాగరాజు, కుందేన సత్తన్న, సాయిని గంగారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిర్లా స్కూల్ లో బిసాట్ స్కాలర్షిప్ పరీక్ష నిర్వహణ

కరీంనగర్,టౌన్ (ప్రభాతవార్త):

కరీంనగర్ లోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఆదివారం బిసాట్ 2025 స్కాలర్షిప్ పరీక్షను విజయవంతంగా



నిర్వహించింది. ఈ పరీక్షకు దాదాపు 400 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ స్కాలర్షిప్ పరీక్ష చిన్నారుల ప్రతిభను గుర్తించి వారికి విద్యా సహాయం ఇవ్వడం లక్ష్యంగా నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ బబిత విశ్వనాథన్ మాట్లాడుతూ విద్యా నైపుణ్యం, సంపూర్ణ అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. ఈ పరీక్షలకు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు హాజరై ఇలాంటి పరీక్షలు నిర్వహించడం నేటి బాలబాలికలకు ఉపయోగకరమని కొనియాడారు.

## ప్రజావాణి రద్దు

కరీంనగర్ టౌన్, (ప్రభాత వార్త):

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియ మావళి అమలులో ఉన్న నేపథ్యం లో ఈనెల 3 న నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమం రద్దు చేయడంతో పాటు , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ప్రజలందరూ ఈ విష యాన్ని గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్య క్రమానికి ఫిర్యాదులు సమర్పించే నిమిత్తం కరీంనగర్ జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన తర్వాత యథావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

## శంకరపట్నం లో స్టార్ హోమియో కేర్ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి

శంకరపట్నం, (ప్రభాతవార్త

శంకరపట్నం మండల కేంద్రంలో నూతనంగా నెలకొల్పిన స్టార్ హోమియో కేర్ క్లినిక్‌ను ఆదివారం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో హోమియోపతి, ఆయుర్వేద వైద్యపద్ధతులు మరింత ప్రాచుర్యం పొందుతున్నాయని తెలిపారు. దుష్ప్రభావాల నివారణ కోసం ఆధునిక వైద్యం తో పాటు సంప్రదాయ చికిత్సా విధానాలను సమన్వయంతో ఉపయోగించుకుంటే ఉత్తమ ఫలితాలు ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రజలకు ఉత్తమమైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తూనే ఉంటుందని ఆయన అన్నారు. అలాగే, వైద్యసేవలు అందుబాటులోకి రావడానికి ఇటువంటి ప్రైవేట్ క్లినిక్‌లు కూడా సహాయపడతాయని పేర్కొన్నారు. క్లినిక్ నిర్వాహకుడు డాక్టర్ మహమ్మద్ ఉస్తాద్ అహ్మద్ మాట్లాడుతూ,హోమియోపతి ద్వారా అనేక దీర్ఘకాలిక వ్యాధులకు సమర్థమైన పరిష్కారం లభిస్తుందని, చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు కూడా హోమియో చికిత్సను ఎటువంటి భయాందోళన లేకుండా తీసుకోవచ్చని చెప్పారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలను అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, డైరెక్టర్లు గాజుల వెంకటేశ్వర్లు, తణుకు ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు తిరుపతి, బండారు తిరుపతి, దుర్గం తిరుపతి, మొలంగూర్ సదానందం గౌడ్, ఊకంటి మధుకర్, జనగామ శ్రీనివాస్ గౌడ్, షారుఖ్, ఇషాముద్దీన్, అయన్ తదితరులు పాల్గొన్నారు.



# విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే. కవ్వంపల్లి

తిమ్మాపూర్, (ప్రభాత వార్త :

కరీంనగర్ పట్టణ కార్ మెకానిక్ ఓనర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అల్గునూర్ లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఆదివారం మానకొండూరు శాసనసభ్యుడు డా. కవ్వంపల్లి సత్యనారాయణ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని అందించడంతో పాటు యువతలో సమగ్ర




వ్యక్తిత్వాన్ని పెంపొందించే దుకు దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా స్నేహభావం, టీమ్ స్పిరిట్ పెంపొందుతాయని, యువత ఆధ్యాత్మికంగా, సామాజికం గా అభివృద్ధి చెందేందుకు క్రీడలు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. అలాగే, క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, యువత తమ ప్రతిభను చాటుకోవడానికి ఇలాంటి టోర్నమెంట్లు మంచి వేదికలుగా ఉపయోగపడతా యని అన్నారు. క్రీడాకారులు మరింత ప్రోత్సాహం పొందేందుకు ప్రభుత్వ సహాయ సహకారాలను అందించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్ మెకానిక్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ్మనవేని రమేష్, కాలువ మల్లేశం, ప్రజాప్రతినిధులు, స్పోర్ట్స్ అభిమానులు, యువకులు పాల్గొన్నారు.

## లక్ష డప్పుల వేల గొంతులు విజయవంతం చేయాలి..

### ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి పాముల రమణ

మానకొండూర్, (ప్రభాతవార్త:

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలో బాగంగా లక్ష డప్పులు వేల గొంతులు, చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి పాముల రమణ ఆదివారం పిలుపునిచ్చారు.



మానకొండూర్ మండల కేంద్రంలోని పల్లె మీది బస్టాండ్ వద్ద లక్ష డప్పులు వేల గొంతులు పోస్టర్ ఆవిష్కరణ చేపట్టారు. ఈనెల 7న ఎస్సీ రిజర్వేషన్ అమలుపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో చలో హైదరాబాద్ లక్ష డప్పు లు, వేల గొంతులు కార్యక్రమంలో మాదిగ, మాదిగ ఉపకులాలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు ఎల్కాపెల్లి ఫౌల్, రాపాక ప్రవీణ్.జీడి శ్యాంసుందర్, తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు.కొండ్ర సురేష్,నూనె సంపత్.కడమంచి సాయి మోటం వర ప్రసాద్.నరేష్. పాల్గొన్నారు.

## నేడు వసంత పంచమి వేడుకలు

హుజూరాబాద్ టౌన్, (ప్రభాత వార్త:

ఈనెల 3వ తేదీ సోమవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని హుజూరాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట సమీపానగల సరస్వతి దేవి ఆలయంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి తిరునగరి తిరుమలేష్ తెలిపారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం, సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

కరీంనగర్ వార్త

# జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం చెల్లించాలి

### -- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్

జమ్మికుంట టౌన్, (ప్రభాత వార్త:

గ్రామపంచాయతి కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనం చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జమ్మికుంట మండలం నాలుగో మహాసభలు




ఆదివారం జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఉద్యోగ భద్రత కనీస వేతనం అమలు చేసేంత వరకు పోరాడుతామని తెలిపారు. గత అనేక సంవత్సరాలుగా కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. ఈ మహాసభలలో పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం తెలియజేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాములు, హమాలి సంఘం మండల అధ్యక్షులు జక్కుల రమేష్ యాదవ్, పట్టణ కార్యదర్శి దండిగారి సతీష్, జిపి యూనియన్ జిల్లా అధ్యక్షులు రాచర్ల మల్లేశం, నాయకులు సారయ్య, రవీంద్ర రావు, శనిగరపు కొమరయ్య, పెరుగు అశోక్, మహంకాళి కొమురయ్య, జిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ టౌన్, (ప్రభాత వార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ఆదివారం 38,949 మంది భక్తులు 5 గంటల వరకు దర్శించుకున్నారని ఈవో వినోద్ రెడ్డి తెలిపారు. ముందుగా ఆలయానికి వచ్చిన భక్తులు ధర్మగుండంలో స్నానాలు ఆచరించి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అందర్నీ చల్లంగా చూడు అంటూ స్వామి వారిని వేడుకున్నారు.

## కీ.శే. సిద్ధాంతి శంకరయ్య జ్ఞాపకార్థం డప్పుల పంపిణీ

బోయినిపల్లి, (ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన కీ.శే. సిద్ధాంతి శంకరయ్య 4వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం వారి కుమారులు సిద్ధాంతి కళాధర్, సిద్ధాంతి దీక్షిత్, కొదురుపాక గ్రామ డప్పు కళాకారులకు ఆదివారం డప్పులను పంపిణీ చేయడం జరిగింది.



# క్రీడలతో.. మానసిక శారీర ప్రశాంతత లభిస్తుంది..

## కాంగ్రెస్ నేత ఇడితల ప్రణవ్..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

క్రీడలతోనే శారీరక మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆర్ ఆర్





క్రికెట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటల పోటీలను ప్రణవ్ ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్న ప్రణవ్ టాస్‌వేసి ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ యువత చెడు వ్యవసనాలకు దూరంగా ఉండాలని ఇంటర్నెట్‌కు దూరంగా ఉంటూ, యువతి, యువకులు మైదనానికి దగ్గరగా ఉంటే ఆరోగ్యం బాగుంటుందని ఆరోగ్యం బాగుంటే ఎదైనా సాధించవచ్చని క్రీడలను తానుఎప్పుడు ప్రోత్సాహిస్తానని క్రీడల పట్ల తనకు మక్కువ ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఆర్ కప్ నిర్వాహకులు రాజు సతీష్, జమ్మికుంట పట్టణ నాయకులు సాయిని రవి, గూడెపు సారంగపాణి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, దోడ్డె సదానందం, అనిల్, పూదరి రేణుక శివకుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా టిపిటిఎల్ఏ సభ్యుల సన్మానం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ డివిజన్ ప్రాంతంలో కరోనా సమయంలో 2020 సంవత్సరంలో ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్ వారి సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన టిపిటిఎల్ఏ (తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్) అనే సంఘం మొదట 40 మంది సభ్యులతో ప్రారంభమై నేడు 570 మంది సభ్యులకు చేరుకొని ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్నటువంటి సంఘంగా గుర్తించబడింది. గత ఆదివారం జరిగినటువంటి ఎన్నికల్లో సంఘ అధ్యక్షులుగా రహమాన్ ఖాన్ భారీ మెజారిటీతో గెలుపొందారు. దీనికి సంబంధించి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జమ్మికుంట పట్టణంలోని స్థానిక పివిఆర్ గార్డెన్ లో నిర్వహించారు. టిపిటిఎల్ఏ అధ్యక్షులుగా రహమాన్, ఉపాధ్యక్షులుగా శ్రీధర్ రెడ్డి, రాజేందర్, సతీష్, ప్రధాన కార్యదర్శిగా సదయ్య, రాజశేఖర్, కోశాధికారిగా ఆకుల పద్మ, మీడియా కన్వీనర్ గా మహమ్మద్ అంకూస్, సలహాదారుగా కిషన్ తో పాటు ప్రతి పాఠశాల నుండి ఒక్కొక్కరిని ఎగ్జిక్యూటివ్ బాడీలోకి తీసుకోవడం జరిగింది. వీరందరి చేత టిపిటిఎల్ ఏ ఎలక్షన్ కమిటీ చైర్మన్ గా వ్యవహరించిన డాక్టర్ పుల్లూరి సంపత్ రావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు ముసిపట్ల తిరుపతి రెడ్డి, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ఎలక్షన్ కమిటీ సభ్యులు, టిపిటిఎల్ఏ మాజీ అధ్యక్షులు రామ్ రెడ్డి, హుజురాబాద్ కాకతీయ కాలేజీ చైర్మన్ వేణు మాధవ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# లక్ష డప్పులు వేల గొంతుల పోస్టర్ ఆవిష్కరణ

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

ఎస్సీ వర్గీకరణ అమలుకు ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే చారిత్రాత్మక లక్ష డప్పులు వేల గొంతుల మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శన కరపత్రాలను ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ల ఫలాలు 59



ఉపకులాల ప్రజలందరికి దక్కే విధంగా ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు ఆగస్టు నెలలో సమర్థిస్తూ తీర్పునిచ్చిందని, ఈ తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసి షెడ్యూల్డ్ కులాల ప్రజలందరికి న్యాయం చేయాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రపంచ చరిత్రలో నిలిచే లక్ష డప్పులు వేల గొంతుల మాదిగల మహా ప్రదర్శనకు హుజురాబాద్ డివిజన్ లో అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో డప్పు సంకన వేసుకొని హైదరాబాద్ కు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్ర శ్రీధర్, సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు, ఎమ్మెస్పి రాష్ట్ర నాయకుడు మారేపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, లక్ష డప్పులు వేల గొంతుల హుజురాబాద్ డివిజన్ అధ్యక్షురాలు ఆకినపల్లి శిరీష, డివిజన్ ఇంచార్జీ తుంగ ఆంజనేయులు, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, బొద్దు ఐలయ్య, బొరగాల సారయ్య, ఎర్ర రాజ్ కుమార్, ఎర్ర నాగరాజు, వేల్పుల రత్నం, మొలుగు శ్రీనివాస్, మోరే మధు, ఆకినపల్లి ప్రవీణ్, మొలుగు అనిల్, కలకోటి శ్రీనివాస్, డప్పు కళాకారులు పాల్గొన్నారు.

**-- జమ్మికుంట గాంధీ చౌరస్తాలో....**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7 న హైదరాబాద్‌లో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన పోస్టర్ మండల ప్రధాన కార్యదర్శి వెయ్యి గొంతులు లక్ష డప్పులు కళా ప్రదర్శన నిర్మాణ కమిటి వాసాల సారయ్య మాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ రామంచ భారత్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వెయ్యి గొంతులు లక్ష డబ్బులు మహాకళా ప్రదర్శన నిర్వహణ కమిటీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆకినపెల్లి శిరీష ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర ఆదిత్య, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు బోయిని సమ్మయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆకినపెల్లి సమ్మన్న, ఈర్ల నాగరాజ్, వైస్ ప్రెసిడెంట్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అంబాల రాజు, మహా కళా ప్రదర్శన నిర్వహణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల శ్రీరాములు, కళా ప్రదర్శన కరీంనగర్ జిల్లా కార్యదర్శి జీడి మోహన్, జీడి సదానందం, కోడెపాక రక్షిత్, సీనియర్ నాయకులు గుండ్ల గణపతి, గంగారపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బుడగ జంగాలకు న్యాయం చేయాలని మంత్రి పొంగులేటి కి వినతి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

మాల, మాదిగల తో కలపకుండా బేడ బుడగ జంగాలను ఉప కులాలుగా చేర్చి 5 శాతం రిజర్వేషన్ కేటాయించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేసినట్లు బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు తెలిపారు. ఈ సందర్భంగా తమ విజ్ఞప్తిని మంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి కల్లెం ముత్తు తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద వార్త



# బాలక్క ఆశయ సాధనలో కలిసి పయనిద్దాం

**-- బాల వికాస సేవలు అభినందనీయం**

**-- కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్**

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

బాలక్క ఆశయ సాధనలో కలిసి పయనిద్దామని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో వికాస(ఆనాధ) బాలల పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి బాల వికాస పిల్లలకు తినిపించారు. బాలవికాస పిల్లలు తమ అనుభవాలను, తమ




తల్లిదండ్రులు క్షణిక ఆవేశంలో ఆత్మహత్యలు చేసుకోవడం వల్ల ఎంతో ఇబ్బందులు పడుతున్నామని, బాల వికాస పిల్లలు వారి అనుభవాలు తెలియజేశారు. జమ్మికుంటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వికాస బాలల పుట్టినరోజు వేడుకలకు ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనకు బాల వికాస కో ఆర్డినేటర్లు, సభ్యులు, కోలాట నృత్యాలతో పూలు చల్లుతూ బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సమాజ సేవలు అభినందనీయమని అన్నారు. కాలుష్యం పెరిగిపోయి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, దానిని నివారించడానికి ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని ఆయన కోరారు. ప్లాస్టిక్‌ను నిషేధించాలని బాల వికాస పేరుతో బట్ట బ్యాగులు తయారు చేయించి అందరికీ అందజేయాలని అన్నారు. బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ 8 రాష్ట్రాలలో 7000 మంది సభ్యులతో విస్తరించి సేవలందించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సారంగపాణి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు ఎగ్గేటి సదానందం, దీక్షిత్ గౌడ్, నాయినేని రాజేశ్వరరావు, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీపతి రెడ్డి, ఎండి. రషీద్, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్, బాలవికాస ప్రోగ్రాం ఆఫీసర్ లత, బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, బాల వికాస కో ఆర్డినేటర్లు సుజాత, అమూల్య, బాలవికాస సభ్యులు, వికాస బాలలు తదితరులు పాల్గొన్నారు.

# తాజా, మాజీ మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన రిటైర్డ్ ఎంప్లాయిస్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట తాజా, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు ను జమ్మికుంట పట్టణంలోని తన నివాసంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఐదు సంవత్సరాల పాటు మున్సిపల్ చైర్మన్ పదవిని విజయవంతంగా పూర్తి చేయడం పట్ల రిటైర్డ్ ఎంప్లాయిస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ శ్రీధర్ రావు, మోహన్ రావు, విఠల్ రావు, సుధాకర్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.



## తప్పుడు ధ్రువపత్రాలతో సర్టిఫికేట్లు పొందాలనుకున్న వ్యక్తిపై కేసు, అరెస్ట్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

తప్పుడు ధ్రువపత్రాలతో సర్టిఫికేట్లు పొందాలనుకున్న వ్యక్తిపై గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. గోదావరిఖని లెనిన్ నగర్‌కు చెందిన



వనపాకల విజయ్ అనే వ్యక్తి తనపై ఎలాంటి కేసులు లేవని తప్పుడు అఫిడవిట్ చూపించి, పోలీస్ వెరిఫికేషన్ కొరకై దరఖాస్తు చేసుకోగా పోలీస్ స్పెషల్ బ్రాంచ్ ఉన్నతాధికారులు తనపై దర్యాప్తు చేసి 5 క్రిమినల్ కేసులు ఉన్నాయని వివరాలు వెల్లడిరచి, ఆ వ్యక్తిపై కేసు నమోదు చేయాలని గోదావరిఖని వన్ టౌన్ పోలీసు వారిని సూచించగా, దీంతో అతనిపై కేసు నమోదు చేసి, ఆదివారం అరెస్ట్ చేసినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. తప్పుడు ధ్రువపత్రాలు చూపి సర్టిఫికేట్లు పొందాలనుకుంటే కఠిన చర్యలు తప్పవని వన్‌టౌన్ పోలీసులు హెచ్చరించారు.

## రుద్రానుష్ పుట్టినరోజున మొక్కలు నాటిన కుటుంబ సభ్యులు.

ఓదెల ప్రభాతవార్త.

పుట్టినరోజు సందర్భంగా వృక్షో రక్షితి రక్షితం లో భాగంగా దిడ్డిగి అనిల్ కుమార్ అనుష దంపతుల కుమారుడు రుద్రానూస్ మొదటి పుట్టినరోజు



సందర్భంగా ఓదెల మండల కేంద్రంలోని గుండ్లకుంట చెరువు కట్టపై వివిధ రకాల వంద మొక్కలు నాటిన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుద్దె కుమార్ ఎస్ఎంఎస్ మాజీ చైర్మన్ ఇప్పలపల్లి వెంకటేశ్వర్లు తో కలిసి కుటుంబ సభ్యులు మొక్కలు నాటినారు ఈ సందర్భంగా ఆకుల మహేందర్ మాట్లాడుతూ కాలుష్య నివారణలో భాగంగా రుద్రానూష్ పుట్టినరోజు సందర్భంగా ప్రజల ఆరోగ్యం మే లక్ష్యంగా చెట్ల పెంపకంలో భాగస్వాములైన దిడ్డిగి శంకరయ్య తన మనవడైన రుద్రాన్స్ మొదటి పుట్టినరోజు సందర్భంగా తన స్వంత ఖర్చులతో 100 మొక్కలను నాటడం జరిగిందని ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుద్దె కుమార్ ఎస్ఎంఎస్ మాజీ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు బోడకుంట రామచంద్రం, దిడ్డిగి శంకరయ్య రామినేని రాజేశం రామినేని సమ్మయ్య రామినేని సదానందం తదితరులు పాల్గొన్నారు

## పెద్దాపూర్ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి నగదు బహుకరణ

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో ఆదివారం రోజున గుడి లాస్య వెంకటేష్ రెడ్డి వారి కుమార్తె హన్సిక రెడ్డి,గుడి లక్ష్మి వీరారెడ్డి హైదరాబాద్ కు చెందిన వారు పెద్దాపూర్ గ్రామంలో 100 సంవత్సరాలకు



పైగా స్వయంభుగా వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి వారికి 1,00,000/ రూపాయలు ఆలయ అభివృద్ధికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారమై ఆ దేవదేవుడు శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులు ప్రజలందరి పై మెండుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జిల్లా కనకయ్య ( జె కె యాదవ్) యాదవ సంఘం పెద్ద మనుషులు దాడి రమేష్,అమ్ముల రాయమల్లు,నందనవేణి రాజయ్య, జిల్లా కొమురయ్య,నందనవేణి రమేష్,దాడి నాగరాజు,దాడి మల్లయ్య,అమ్ముల గంగయ్య, సాగర్ యాదవ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీడీవో

ప్రభాత వార్త ఎలిగేడు

ఎలిగేడు మండలం దూళికట్ట పంచాయతీ కార్యదర్శి ఆరేపల్లి పున్నమయ్య తల్లి ఆరేపల్లి పోచమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెంద డంతో ఎలిగేడు ఎంపీడీవో భాస్కరరావు తో పాటు పంచాయతీ కార్యద



ర్శులు వీరి కుటుంబాన్ని పరామర్శించి పోచమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు వీరి వెంట పంచాయతీ కార్యదర్శులు రాచర్ల హరిబాబు పాపయ్య శివకుమార్ మనుద్దీన్ శ్రావణ్ కుమార్ లు ఉన్నారు

## మాజి సర్పంచ్ పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావ్ ...

ప్రభాతవార్త బీర్పూర్.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని బీర్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ భైరవేణి ఆంజనేయులు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యుల ను కలిసి పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ధర్మపురి ఆలయ కమిటీ చైర్మన్. జువ్వాడి కృష్ణారావ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు వారితో పాటు మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు మసర్తి రమేష్ మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సాగి సత్యం రావ్ మాజీ సర్పంచ్ నాయన్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## తాటి చెట్టు పై జారిపడ్డ గీత కార్మికుడికి గాయాలు.

ఓదెల ప్రభాతవార్త.



తాటి చెట్టు ఎక్కుతుండగా జారి పడిన సంఘటన ఓదెలలో నెలకొంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఓదెల గ్రామం లో ఎల్లమ్మ గుడి వద్ద ఆదివారం సాయంత్రం గీత కార్మికులు బుర్ర అంజి తాటి చెట్టు ఎక్కుతుండగా చెట్టు పైనుండి జారీ పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయని అక్కడ ఉన్న గౌడ కులస్తులు బుర్ర అంజి ని వెంటనే ప్రథమ శిక్ష కోసం సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించారని తెలిపారు అలాగే బుర్ర అంజి రోజు పని చేస్తేనే పూట గడుస్తుందని నిరుపేద అంజి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షులు నాగపురి రవి కోరారు

## లక్ష డప్పులు వెయ్యి గొంతులు కరపత్ర ఆవిష్కరన

కొడిమ్యాల, ప్రభాతవార్త:

కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బండారి నరేష్, మండల జేఏసీ అధ్యక్షులు పర్లపెల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో గౌ.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ నెల 7వ తేదీన హైదరాబాద్ లో ఎల్ బి స్టేడియం, పెద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతులు కరపత్రంను ఆదివారం రోజున ఆవిష్కరించారు. మాదిగల మహా భారీ సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా చంకన డప్పు వేసుకుని హైదరాబాద్ నడి ఒడ్డున జరిగే ర్యాలీ విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు దుబ్బాక అరుణ్, మండల ఉపాధ్యక్షులు ఈదురు మహేష్ , సురుగు శ్రీను, దోమకొండ నర్సయ్య, కోలపురం రమేష్, పర్లపెల్లి ప్రభుదాస్, కొత్తూరి స్వామి, పర్లపల్లి ఆనందం, రామంచ లక్ష్మణ్, నేరెళ్ల మహేష్, తాండల భూమయ్య, పెంట రాములు, శంకు రాజు, కొండయ్య అంజయ్య, మల్లయ్య, కిరణ్, సంతోష్, వీరయ్య, జిల్లాల వంశీ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా పాలనలో అర్హులకే సంక్షేమ పథకాలు.

### ప్రజలకు సేవకుడిలాగా ఉండడమే నా లక్ష్యం...

### ఎమ్మెల్యే విజయ రమణారావు

ఓదెల ప్రభాతవార్త.

ఓదెల మండలంలోని గుండ్లపల్లి, కనగర్తి, మడక, పొత్కపల్లి, రూపునారాయణపేట, జీలకుంట, కొమిర గ్రామాలల్లో ఆదివారం పర్యటించేందుకు వచ్చిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికి పూల మాలలు వేసి సాల్వలతో ఘనంగా సన్మానించినారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయా గ్రామాల్లో ప్రజలను కలిసి సమస్యలు తెలుసుకొని గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని పెద్దపల్లి నియోజకవర్గాని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి అని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుందని పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రజలకు నేను సేవకుడిగా పని చేస్తానని ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, ఓదెల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, చింతి రెడ్డి విజేందర్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ చింతిరెడ్డి విజేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు అంబాల కొమురయ్య ,పిట్టల రవికుమార్ , మాజీ నీటి సంఘం చైర్మన్ కోట సత్యనారాయణ రెడ్డి,మాజీ సర్పంచులు ఆకుల మహేందర్, అంకం రమేష్, పడాల రాజు, పుప్పాల శంకర్ , దండు రవి, జక్కుల వెంకటస్వామి, మాజీ ఎంపిటిసిలు ఆవుల ముత్తయ్య,చొప్పరి సారమ్మ రాజయ్య, బోడకుంట చిన్నస్వామి, బోడకుంట శంకర్, రాగిడి రవీందర్ రెడ్డి, నీళ్ల శ్రీనివాస్, రావర్తి మల్లేష్, పెద్దపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గోపతి సదానందం, ప్రభాకర్ కొమురయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు, బొంగోని శ్రీనివాస్ గౌడ్, కొట్టే దేవేందర్, కట్కూరి కవిత సమిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ గుండేటి మధు,బైరి రవి, ఓడిగ సదయ్య, దొండపాటి శ్రీనివాస్ రెడ్డి ,రెడ్డి రజనీకాంత్,వంగ రాయ మల్లు,గడిగోప్పుల సంతోష్, గోలి లింగారెడ్డి, తీర్థాల వీరయ్య, రాచర్ల రాకేష్, సిరి శెట్టి రాహుల్,కోమల్ రెడ్డి, రంగు మల్లేశం, నర్సయ్య లతోపాటు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలి

## ..చదువుతోనే జీవితానికి సార్థకత ఏర్పడుతుంది..

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**రామడుగు ప్రభాతవార్త** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని జీవితంలో స్థిరపడేలా ఎదగాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని దేశరాజు పల్లి గ్రామంలోని వసుధ కన్వెన్షన్ లో కరీంనగర్ నగరంలోని కోట ఇన్స్టిట్యూట్స్ జూనియర్ కాలేజీ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు చదువుతోనే సార్థకత ఏర్పడుతుందని పేదరికం లో ఉన్న వ్యక్తులు కూడా సమాజంలో ఉన్నతులుగా ఎదగాలంటే చదువు ఒక్కటే మార్గమని విద్యార్థులకు సూచించారు ఎక్కడో చిన్న గ్రామంలో పేదరికంలో పుట్టిన ఏపీజే అబ్దుల్ కలాం కష్టపడి చదువుకొని మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా దేశ రాష్ట్రపతిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారని గుర్తు చేశారు విద్యార్థి దశ లో ఇంటర్మీడియట్ చాలా కీలకమైన దాన్ని రంగుల ప్రపంచానికి ఆకర్షించే వయసు అని అన్నారు ఈ వయసులో విద్యార్థులు నిర్దిష్టత లక్ష్యాలతో ముందుకు సాగితే సమాజంలో గొప్ప వ్యక్తులుగా ఎదిగే అవకాశాలు ఉంటాయని అన్నారు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు కీర్తిని గడిచి పెట్టాలని సూచించారు ఈ సందర్భంగా



నాణ్యమైన విద్యను అందిస్తున్న కోట విద్యాసంస్థల చైర్మన్ అంజిరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు జవాజి హరీష్ జిల్లా నాయకులు నేరెళ్లపరశురాం ప్రిన్సిపాల్ సుదర్శన్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త** పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత కరీంనగర్ వరంగల్ నిజాంబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణం లోని రెడ్డి ఫంక్షన్ హాల్లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం లో ఆయన పాల్గొని మాట్లాడారు విద్యారంగంలో నూతన విప్లవాత్మక మైన మార్పులను తీసుకువస్తానని అన్నారు విద్యావంతులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను తన వ్యక్తిగత సమస్యగా భావించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటును వేసి తనను గెలిపించాలని పట్టబధ్రులతో అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డిమాజీ ఎంపీపీలు గుర్రం భూమిరెడ్డి చిలుక రవీందర్ అనకొండ కాంగ్రెస్ యువ నాయకులు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి మాజీ సర్పంచ్ గుర్రం రాజేందర్ రెడ్డి నాయకులు గుర్రం హనుమంత రెడ్డి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ రత్నాకర్ రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## బొల్లెద్దు యాదయ్యను పరామర్శించిన టిఆర్ఎస్ నేతలు

కట్టంగూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లెద్దు యాదయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఆదివారం ఆయన నివాస గృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా యాదయ్య ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మండల టిఆర్ఎస్ నాయకులు పెద్ద బాల నరసింహాగౌడ్ ఆర్థిక సహాయం అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బొల్లెద్దు యాదయ్యను పరామర్శించిన వారిలో టిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు చెవుగోని జనార్ధన్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీను, పెద్ద మాల బొల్లెద్దు నరసింహ, పార్టీ నాయకులు పోగుల నరసింహ, అంతటి రమేష్, అంతటి సతీష్, జిల్లా యాదయ్య, ఎనమల్ల లింగయ్య, గోగు రామలింగయ్య, గోగు యల్లయ్య, గణేశ్, గోగు నాగరాజు, బొల్లెద్దు లక్ష్మీనారాయణ, గోగు శంకర్, గోగు పెద్ద రాంబాబు, తిరుపతయ్య, గోగు మహేష్, విష్ణు, ప్రశాంత్, గోగు బాలసైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**కట్టంగూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** నల్లగొండ జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం టేబుల్ క్యాలెండర్ ను ఆదివారం జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణాధికారి ఎన్.ప్రేమ్ కరణ్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి బి. శ్రీనివాస రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు జె.బాలరాజురెడ్డి, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పు రాంబాబు, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు, కట్టంగూర్ మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతి, కోశాధికారి జి.సుందరయ్య,కేతేపల్లి మండల పర్యవేక్షకులు భవాని, జిల్లా ఉపాధ్యక్షురాలు అండాలు, ఉపాధ్యక్షులు బి.రవికుమార్, సంయుక్త కార్యదర్శి చింత యాదయ్య, మహిళా ఉపాధ్యక్షులు పారిజాత, కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గర్జనకు తరలి వెళ్లిన నాయకులు

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 2:

వరంగల్లో తలపెట్టిన బీసీ గర్జనకు ఎం సి ఎం ఫౌండేషన్ చైర్మన్ నల్గొండ ఆంజనేయులు ఆదేశానుసారం హాలియా మున్సిపాలిటీ నుంచి బీసీ నాయకులు ఆదివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా హాలియాలో ర్యాలీ నిర్వహించి వరంగల్ కు తరలి వెళ్లారు. వరంగల్ కు తరలి వెళ్ళిన వారిలో లోకసాని శీను, వనమాల కోటి, చిట్టిమల్ల శివ, మారుపాక మల్లికార్జున్, కంపసాటి సైదులు, నిడిగంటి అనిల్, గుండ్ల సాయికుమార్, కేసాని కిషోర్, బొమ్మ పాల కోటేష్, పొదిల పునీత్, ఎన్సీఎం ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## బీమాతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా - చిరుమర్తి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తల కుటుంబాలకు అందించే బీమా సౌకర్యం వారి కుటుంబాలకు భరోసానిస్తుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.ఇటీవల ప్రమాదాల బారిన పడి మరణించిన చిట్యాల మండలం పేరేపల్లి గ్రామానికి చెందిన పోలోజు వెంకట చారి కుటుంబ సభ్యులకు రూ.2లక్షల భీమా చెక్కును ఆయన కార్యకర్తల కుటుంబీకులకు పంపిణి చేశారు.ఎవరైనా కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబాలకు బాసటగా నిలవాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రమాద భీమా సౌకర్యం కల్పించారని ఆయన పేర్కొన్నారు.

# చొప్పదండి వార్త



## నేడు సామూహిక అక్షరాభ్యాసాలు

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో సోమవారం వసంత పంచమి సందర్భంగా జ్ఞాన సరస్వతి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ తెలిపారు ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు సామూహిక అక్షరాభ్యాసాలు ఉంటాయని తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపా

## లక్ష డప్పులు వెయ్యి గొంతులు పోస్టర్ ఆవిష్కరణ

మల్యాల, ప్రభాతవార్త



ఈనెల 7న హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో తలపెట్టిన లక్ష డప్పులు,,,, వేయి గొంతులు,,, కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం మల్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు పోస్టర్ ని ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నలవాల సంజీవ్ మాజీ అధ్యక్షులు మల్యాల ఈశ్వర్ మునుగోరి లక్ష్మణ్, మునుగూ రిశంకర్, తడగొండ శీను, విజేందర్, సంజీవ్ ,అడువాల సురేష్, గంగార్నా,శ్రీనివాస్ పాల్గొన్నారు

## బీడీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా శాంత

మల్యాల, ప్రభాతవార్త



బీడీ కట్ట రేషన్ (ఏ ఐ టి సి యూ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా మల్యాల మండల కేంద్రంకు చెందిన కొక్కులశాంత ఎన్నికయ్యారు, జగిత్యాల జిల్లాలోని కోరుట్లలో జరుగుతున్న రాష్ట్ర రెండవ మహాసభల సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి రాములు , కోశాధికారి ముక్రం ఆధ్వర్యంలో శాంతను రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది, ఈ సందర్భంగా శాంత మాట్లాడుతూ, బీడీ కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేసి న్యాయం చేసేలా కృషి చేస్తానని, తనకు అవకాశం కల్పించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు,

## ఎంఆర్పిఎస్ నాయకులకు ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు హైద్రాబాదులో మాదిగల వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి తన వంతు సాయంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య 15,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. నార్కట్‌పల్లి పట్టణ ఎంఆర్పిఎస్ నాయకులు శాలువాతో ఆయనను సత్కరించి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫాజుల్ నగర్ రిజర్వాయర్ కు చేరిన ఎల్లంపల్లి జలాలు

## ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్

## రైతుల పొలాలు ఎండిపోకుండా

## ముందస్తుగానే నీటిని విడుదల చేశామని వెల్లడి



*వేములవాడ రూరల్ ప్రభాతవార్త:*

వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలోని ఫాజుల్ నగర్ రిజర్వాయర్ ను ఎల్లంపల్లి నీటితో నింపడంతో ఆదివారం రిజర్వాయర్ ను సందర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎల్లంపల్లి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభం కాకముందే శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి మోటార్ ఆన్ చేసి నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందని,రైతుల బోర్ బావులు, భూగర్భ జలాలు ఎండిపోకుండా ముందస్తుగా నీటి విడుదల చేయడం జరిగిందని అన్నారు గతంలో రైతులు రోడ్డు ఎక్కితేనే నీరు విడుదల చేసే పరిస్థితి ఉండేదనీ కానీ నేడు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే నీరు విడుదల చేయడం జరిగిందని అన్నారు మన ప్రాంతంలో లొంక చెరువు,ఆశిరెడ్డి పల్లె కొత్త చెరువు, ననుగుల ఎర్ర చెరువు, పటేల్ చెరువులకు నీటిని అనుసంధానం చేయడం జరుగుతుందని,తద్వారా మన ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగి త్రాగునీటికి,సాగునీటికి ఏలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఉంటుందని అన్నారు గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి సంవత్సరంలో రైతులు అడగకుండానే నీటిని విడుదల చేయడం జరిగిందని ఫాజుల్ నగర్ చెరువు నిండి దిగువన మల్యాల, రుద్రంగి చెరువులకు నీళ్ళు విడుదల చేయడం జరుగుతుందనీ, ఆనాడు పదవులబద్ద మర్రిపల్లి రిజర్వాయర్, ఊర చెరువు, లచ్చంపేట తండా రిజర్వాయర్, కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ నిర్మాణం చేయాలని అనేక అనేక ఆందోళనలు చేశామని,నేడు మీ బిడ్డగా మీరు అవకాశం ఇవ్వడంతో నేడు మరిపల్లి రిజర్వాయర్,కలికోట సూరమ్మ చెరువు పనులు కొనసాగుతున్నాయని అన్నారు. రైతులకు 13 నెలల్లో 61 వేల కోట్ల పై చిలుకు వివిధ రూపాలలో అందజేశామని,రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు 10 వేలు ఆర్థిక సహాయం, రైతు బీమా వంటివి చేపట్టడం జరిగిందని,గతంలో రైతులు కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాసే పరిస్థితి ఉండేదనీ,రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉంటుందని అన్నారు.మన ప్రాంతంలో లొంక చెరువు,ఆశిరెడ్డి పల్లె కొత్త చెరువు, ననుగుల ఎర్ర చెరువు పటేల్ చెరువులకు నీటిని అనుసంధానం చేస్తున్నామని,తద్వారా మన ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగి త్రాగునీటికి సాగునీటికి ఇలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, రూరల్ మండల అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, రూరల్ మైనార్టీ కమిటీ అధ్యక్షులు అదిల్ పాషా ,మాజీ సర్పంచ్ సోయినేని కర్ణాకర్ , మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విద్యాసాగర్, రూరల్ యూత్ ప్రెసిడెంట్ రోమాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..

వేములవాడ వార్త

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

*చందుర్తి, ఫిబ్రవరి02: ప్రభాతవార్త*



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని క్రీడ మైదానంలో నెహ్రూ యువకేంద్రం, జై భారత్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ క్రీడలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ యువత క్రీడల పై దృష్టి సారిస్తూ, సన్మార్గంలో ప్రయాణించాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో నిర్వాకులు పోం చెట్టి రాకేష్, మేడిశెట్టి శ్రీహరి, గొల్లపల్లి రాంబాబు, నక్క రవి, ఎండి రెహమాన్, నాయకులు రమేష్, గుగ్గిల్ల సాగర్, వెంగల వెంకటేష్, మేడిశెట్టి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డబ్బులు వేల గొంతులతో కదం తొక్కండి

*చందుర్తి, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త :*



. ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతూ ఈనెల 7న తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమానికి కదం తొక్కాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తరు గ్రే శంకరయ్య అన్నారు, ఆదివారం మండల కేంద్రంలో చలో హైదరాబాద్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రిజర్వేషన్ ఫలాలను ఒక సామాజిక వర్గం వారి లబ్ధి పొందుతూ వచ్చారన్నారు. రిజర్వేషన్లు మాల మాదిగల పంచాయతీ కాదని, 59 ఉపకులాలకు సంబంధించింది అని తెలిపారు.మండల వ్యాప్తంగా మాదిగలు ఉప కులాలు ఈనెల 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హైదరాబాద్ లో నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ ప్రధాన కార్యదర్శులు ప్రశాంత్, లింగంపల్లి బాబు, మాజీ సర్పంచులు కొమ్ము రమేష్, దుమ్ము అంజయ్య, నాయకులు ప్రభాకర్, శ్రీనివాస్ లక్ష్మణ్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు,

# ఇది బీహార్ ఎన్నికల బడ్జెట్

*భువనగిరి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :*



కేంద్రప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ బిహార్అసెంబ్లీ ఎన్నికల్లో ప్రయోజనం పొందడం కోసం రూపొందించినట్లు ఉందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఆదివారంఆయన భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి కూడా బిజెపి అధికారంలో ఉండగా రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండి కెసిఆర్ నియంత పోకడతో నరేంద్ర మోడీకి ఏనాడు కూడా ప్రోటోకాల్ ప్రకారం ప్రధానమంత్రి నీ స్వీకరించలేదన్నా రు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలకు , పేరుకే మున్సిపాలిటీలుగా మార్చుకున్నం కానీ ,కేంద్రం నుండి ఎలాంటి గ్రాంట్స్ మంజూరు చేయలేదన్నా రు.10 సంవత్సరాల నుండి కేసీఆర్ కు మోడీకి సఖ్యత లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వంతో అనేకసార్లు నిధుల మంజూరు కొరకు విజ్ఞమించని ప్రయత్నం చేశారన్నా రు. గుజరాత్ మోడల్ గా చేసుకున్నారని, అదేవిధంగా రాజకీయాలకు అతీతంగా రేవంత్ రెడ్డి అడిగితే ఇప్పుడు బడ్జెట్ లో తెలంగాణకు చోటు కల్పించలేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం వైఖరి పై దుమ్మెత్తి పోశారు .విభజన హామీలు కూడా అమలు చేయలేదని, కేంద్రానికి డిల్లీ బీహార్ ఎన్నికలు కనిపిస్తునాయేతప్ప మిగతా రాష్ట్రాలు, తెలంగాణ రాష్ట్రం కనిపించడం లేదన్నా రు. మూసి ప్రక్షాళన కోసం అడిగిన ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం శోచనీయమన్నారు. తెలంగాణకు అన్యాయం జరిగిందని కోడై కూస్తున్న బిజెపి ఎంపీలు నోరు మూసుకుని కూర్చోడం దురదృష్టకరమన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ జనారాంజక బడ్జెట్ నని జబ్బలు గుద్దుకుంటున్నా రే తప్ప వారికి బడ్జెట్ లో తెలంగాణాకు జరిగిన అన్యాయం గుర్తుకు రాకపోవడం బాధాకరమన్నారు.రేపటి నుంచి జరిగే చర్చల్లో బిజెపి ఎంపీలు తెలంగాణకు రావలసిన నిధులపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తో పాటు ఇతర నేతలు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని అంధత్వ నివారణ పొందండి

*వలిగొండ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*



ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని అంధత్వ నివారణ పొందండని భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కుంభం ట్రస్ట్ ఆధ్వర్యంలో పినిక్స్ ఫౌండేషన్ శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడ హైదరాబాద్ సౌజన్యంతో స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిర ప్రారంభోత్స వానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని కుంభం ట్రస్ట్, పినిక్స్ ఫౌండేషన్ వారిని కొనియాడారు. ఉచిత కంటి వైద్య శిబిరాలనే కాకుండా మునుముందు అనేక రకాలైన వ్యాధుల నివారణకు కూడా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నిరుపేదలకు ఆరోగ్య సమస్యలు తీర్చాలని సూచించారు. కుంభం ట్రస్ట్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి మాట్లాడుతూ కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు, అవసరమైన వారందరికీ కంటి ఆపరేషన్లు చేయించి సురక్షితముగా తమ ఇండ్లకు చేరవేస్తామని, ఆసుపత్రిలో ట్రస్ట్ సభ్యులు దగ్గరుండి సేవలు అందిస్తారని, ఎలాంటి దిగులు చెందవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పీనిక్స్ ఫౌండేషన్ అధినేత అవినాష్, భువనగిరి మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే తనయుడు శ్రీరామ్ రెడ్డి, నాయకులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, కుంభం వెంకట పాపిరెడ్డి, నారాయణరెడ్డి, గరిసె రవి, చిలుకూరి సత్తిరెడ్డి, బత్తిని లింగయ్య, సహదేవ్, కొండూరు సాయి, భాస్కర్, కాసుల వెంకన్న, బద్దం సంజీవరెడ్డి, నీరజ రెడ్డి, పలుసం సతీష్, గంగాపురం సతీష్, బోళ్ళ శ్రీనివాస్, ఎమ్మె మల్లేశం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

*రామన్నపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నిరుపేద మహిళ చిప్పలపల్లి రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి ఆదివారం మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం తక్షణ సహాయం కింద రాములమ్మ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, గ్రామ అధ్యక్షులు చిప్పలపల్లి ఉపేందర్, చిప్పలపల్లి కుమార్, నోముల విష్ణు, నోముల కృష్ణ, నోముల నర్సింహ,ముత్యాల శివ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై విమర్శలు చేయడం సరైనది కాదు

రామగిరి ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై విమర్శలు చేయడం సరైనది కాదని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా సెంటినరీ కాలనీ లో మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ మాట్లా డుతూ నిన్న జరిగిన పార్లమెంటులో కేంద్రమంత్రి ఆర్థిక శాఖ నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతి ఉద్యోగస్తులకు వ్యాపారస్తులకు, సామాన్యమైన కుటుంబాలకు కూడా లాభం చేకూర్చే విధంగా ఉందన్నారు. రాజకీయ పార్టీలు కేవలం వారి ఉనికి కోసమే మాట్లాడుతున్నారని, కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ దేశ ప్రజల కోసం ఆలోచించే పార్టీ అన్నారు. ఒకవేళ రాజకీయం కోసమే అనుకుంటే పోయిన సంవత్సరము ఈ యొక్క బడ్జెట్ పెట్టి ఉంటే ఇంకొక 100 సీట్లు పెరిగేవని కానీ బిజెపి స్వార్థం కోసం కాకుండా దేశ ప్రజలకు సద్వినియం కోసం పాటుపడే పార్టీ బిజెపి అని అన్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో



ప్రపంచ దేశాలలో ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వం సాధించడం ఒక విజయం అని అన్నారు.అలాగే ప్రపంచ దేశాలలో ఒక అగ్రగామి దేశంగా ఉంచడమే లక్ష్యంగా పని చేస్తున్న నాయకుడు నరేంద్ర మోడీ అని,ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలకు కూడా ఒక అర్థం ఉండాలని ,ఏదైనా మంచి చేస్తే మంచి అని చెప్పాలని కానీ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయవద్దని ఆ పార్టీలకు హితువు పలికారు .

## విద్యారంగ సమస్యల పరిష్కరిస్తా

### ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..** తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా శాఖ సమావేశం ఆదివారం జిల్లా కేంద్రం లో నిర్వ హించారు. ఈ సందర్భంగా తపస్ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య మాట్లా డుతూ మీ మద్దతుతో మండలిలో అడుగుపెట్టి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కార మార్గం చూపడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తామని తపస్ సభ్యులు ఈ సందర్భంగా హామీ ఇవ్వడం ఆనందం కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల తపస్ జిల్లా అధ్యక్షులు భువనగిరి దేవయ్య , తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాదరావు , తపస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అయిలినేని నరేందర్ రావు , రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ , రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకటరమణారావు రాష్ట్ర బాధ్యులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్ గారు, రొట్టె శ్రీనివాస్ , లింబగిరి స్వామి , జిల్లా నాయకులు మహిపాల్ రెడ్డి , జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మహిళా నాయకురాలు శ్రావణి, జయ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో రవాణా శాఖ కార్యాలయానికి స్థల కేటాయింపుకై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి విజ్ఞప్తి



జగిత్యాల రూరల్ ప్రభాతవా ర్తజగిత్యాల పట్టణం ఇందిరా భవన్ లో రవాణా శాఖ అధికారులు ఆర్టిఏ సభ్యులు కమటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలిసి రవాణా శాఖ కార్యాలయమునకు జిల్లా కేంద్రంలో సరియగు స్థలాన్ని కేటాయించడంలో కృషి చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు ప్రస్తుతమున్న కార్యాలయ స్థలము జిల్లా కేంద్రానికి దూరం ఉండడమే కాకుండా పూర్తి అరకొర వసతులతో ఉందని గతంలో కార్యాలయానికి కేటాయించిన స్థలము వరద కాలువను ఆనుకొని ఉండడంతో కార్యాలయానికి వివిధ అవసరాలతో విచ్చేసే వాహనదారులకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని కావున ప్రజా ప్రతినిధులు అధికారులు ఇట్టి విషయమై పూర్తిస్థాయిలో ఆలోచించి ప్రజలకు అందుబాటు లో ఉండి భావి తరాలకు ఉపయోగం పడే విధంగా స్థలాన్ని కేటాయించాలని కోరడం జరిగినది సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కార్యాలయ స్థల సేకరణ కొరకు కృషి చేస్తానని తెలిపారు

## బస్సు ఏర్పాటుకు సహకారం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ఫిబ్రవరి 7వ తారీకున హైద్రాబాదులో తలపెట్టిన మాదిగల లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి మండల ఎంఆర్పిఎస్ నాయకుల కోరిక మేరకు తన వంతు సహకారంగా మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ సహాయంగా( 1బస్సు )ఏర్పాటు చేశారు.ఆయనకు మాదిగ కులస్థుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ మండల నాయకులు శాలువాలతో సన్మానం చేశారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

### మేడారం వచ్చే వాహనదారులకు అవగాహన కల్పించిన పసర ఎస్ ఐ



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలో 163 వ జాతీయ రహదారీపసర పోలీస్ స్టేషన్ పరిధిలోపసర చౌరస్తా లో ఆదివారం సాయంత్రం నాడు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించినారు. మేడారం వచ్చే వాహన దారులకు అవగాహన కల్పించి ఈ సందర్భంగా ఎస్సై అచ్చు కమలాకర్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడుపితే, జరగరానిది ఏదైనా జరిగితే మనల్ని నమ్ముకున్న కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఎదురవుతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని, వాటిని దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడిపే ముందు పళ్ళు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని ఆయన వాహనదారులకు సూచించి నారు. మేడారంకు వెళ్లి వచ్చే భక్తులు వాహనాలు తమ పరిధిలో నడపాలని అధిక స్పీడుతో వెళ్లారాదని నిర్దేశించిన మార్గాల గుండా వారి గమ్యాలకు నెమ్మదిగా చేరుకోవాలని భక్తులకు సూచించినారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష కు నిరసనగా నేడు ములుగులో కాంగ్రెస్ పార్టీ ఆందోళన

### కార్యక్రమం ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారి పిలుపు మేరకు 3వ తేదిన ఉదయం 11 గంటలకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పై చూపిన వివక్షత కు నిరసనగా ములుగు జిల్లా కేంద్రములో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఆందోళన కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం తెలంగాణకు అన్నీ రంగాల్లోనూ తీరని అన్యాయం చేసింది. ఏ రంగానికి కూడా ఆశించిన మేర నిధులు కేటాయించకుండా వివక్ష చూపించిందని ములుగులోని గిరిజన యూనివర్శిటీకి కేంద్ర బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు. రెండు బీఏ కోర్సులతో తాత్కాలిక భవనంలో నడుస్తున్న ఈ యూనివర్శిటీకి బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఆశించిన మేర తెలంగాణకు నిధులు కేటాయించలేదు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం పట్టించుకోలేదని ఇలా అనేక రకాలుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కు తీవ్ర అన్యాయం చేసిందని ఆయన అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆందోళన కార్యక్రమం విజయవంతం చేయాలి అని ఆయన పిలుపు ఇచ్చారు.

# మంథని వార్త



## బొడ్రాయి వద్ద తాజా మాజీ సర్పంచ్ పూజలు

రామగిరి ప్రభాతవార్తా



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ నడిబొడ్డున ఉన్న బొడ్రయి విగ్రహము వద్ద తాజా మాజీ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు ఆదివారం పూజలు నిర్వహించారు. బొడ్రయి, మహాలక్ష్మి, భూ లక్ష్మీ విగ్రహాలకు చీరలు కట్టించారు. పూజారి సౌమిత్రి కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల అనితరవీందర్ రావు, పల్లె మంజులతిరుమల్ రావు,పల్లె అమర పాల్గొన్నారు.

## బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం

### తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, జగిత్యాల జిల్లా.



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ కు పూర్తి అన్యాయం జరిగిందని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాడిపర్తి విజయలక్ష్మి పేర్కొన్నారు . ఈ బడ్జెట్ లో నిరుద్యోగం విషయం ఊసే లేదు. దేశంలో నిరుద్యోగం పెరిగితే, ఆర్థిక వ్యవస్థ ప్రమాదంలో పడే అవకాశం ఉంది. మోదీ సర్కార్ ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మర్చింది. సర్కార్ నిర్లక్ష్యంతో పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు లభించే పరిస్థితిని యువత కోల్పోయింది. ప్రస్తుతం కేంద్రం బడ్జెట్ లో సైతం నిరుద్యోగం అంశం లేకపోవడంతో దేశంలో నిరుద్యోగిత రేటు మరింత పెరిగే ప్రమాదం ఏర్పడింది. కేంద్రం ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశలు కల్పించడంలో విఫలం అయింది.

## రథసప్తమి మహోత్సవ ఆహ్వానం.



**.ప్రభాతవార్త బీర్పూర్.** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కేంద్రంలో తుంగూరు గ్రామంలో శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో మంగళ వారం రోజున రథసప్తమి వేడుకలు నిర్వహిస్తున్నట్టు సూర్యనారాయణ స్వామి ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రథసప్తమి వేడుకలను పురస్కరించుకొని గుట్ట మీది శ్రీ సూర్యనారాయణ స్వామి విగ్రహానికి పూజలు యాగం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా కలదని చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో సూర్యనారాయణ స్వామిని దర్శించుకోవాలని ప్రకృతిని పూజించడంలో పాటు మన కంటికి కనిపించే భగవంతుడు సూర్యనారాయణ స్వామి అని ప్రపంచం అంతా చూడగలిగే భగవంతుడు అయినటువంటి సూర్యుడిని పూజించి భగవంతుని కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

## కెసిఆర్ మీద కోపంతో సంక్షేమ పథకాలను ఎత్తివేయాలని కుట్ర పన్నుతున్నారు.

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్.

ధర్మపురి ప్రభాతవార్త.

బిఆర్ఎస్ అయామ్ లో కెసిఆర్ ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో పాలకులకు కెసిఆర్ మీద ఉన్న కోపంతో సంక్షేమ పథకాలను ఎత్తివేయాలని కుట్ర పన్నుతున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. రెండు రోజుల క్రితం స్థానిక మైనార్టీ గురుకుల కళాశాలలో మధ్యాహ్నం భోజనం వికటించి ఐదుగురు




విద్యార్థినులు అస్వస్థతకు గురికాగా సదరు విద్యార్థినులను పరామర్శించడానికి బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి కాలేజీ వద్దకు వచ్చారు. కళాశాల గేటు మూసి ఉండడంతో కళాశాల ప్రిన్సిపాల్ కు ఫోన్ చేయగా కలెక్టర్ అనుమతి లేకుండా లోనికి అనుమతించడం లేదని ఆమె బదులిచ్చింది. దాంతో తాము ధర్నా చేయడానికి రాలేదని, కేవలం విద్యార్థులతో మాట్లాడి వారికి ధైర్యం నింపడానికే వచ్చామని ఫోన్ ద్వారా వివరించారు. కేవలం తనతోపాటు మరో ముగ్గురు మాత్రమే లోనికి వచ్చి విద్యార్థులతో మాట్లాడండని ప్రిన్సిపాల్ సూచించడంతో లోనికి వెళ్లకుండా గేటు ముందే పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కొంతకాలం క్రితం సి ఎం రేవంత్ రెడ్డి ఒక సందర్భంలో రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని పేర్కొన్నారని తెలిపారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేయడమే వాళ్ల ఉద్దేశమని ముఖ్యమంత్రి ప్రకటనతో అర్థమవుతుందని అన్నారు. పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని మైనార్టీ గురుకుల పాఠశాలలను, కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో పార్టీ నిర్వాణ లోపంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. సందర్భంగా ఆయన వెంట బి ఆర్ఎస్ నాయకులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, సాల్ల బీమయ్య, కార్తీక్, వేణు, అశోక్, యూనిస్, శ్యామ్, లక్ష్మణ్, ఆసిఫ్ తదితరులు ఉన్నారు.

## లక్షల డప్పులు వేయి గొంతులు పోస్టర్ ఆవిష్కరించిన ఎంఆర్ పి ఎస్ నాయకులు,

ఎండపల్లి ప్రభాతవార్త,

మండలంలోని రాజారాంపల్లి వివేకనంద చౌరస్తా లో ఎంఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెనపల్లి సతీష్,ఎండపల్లి మండల అధ్యక్షుడు



చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో ఆదివారం రోజున లక్షల డప్పులు వేయి గొంతులు ,పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంధకృష్ణ మాదిగ పిలుపు మేరకు హైదరాబాద్ ఎల్ బి స్టేడియం నుండి, అంబేద్కర్ విగ్రహం వద్ద ఫిబ్రవరి 7 న జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతులు మాదిగల మహా భారీ సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు చంకన డప్పు వేసుకుని, హైదరాబాద్ నడి ఒడ్డున జరిగే ర్యాలీ విజయవంతం చేయాలనీ, ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంతెన లక్ష్మణ్ మండల కార్యదర్శి బోయిని ప్రశాంత్, అంబారిపేట గ్రామ శాఖ అధ్యక్షులు అరెల్లి అనిల్, నవీన్, రాజేందర్, శ్రీనివాస్,సాయికార్తీక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు,

## వేముల సుభాష్ పరామర్శ అర్థికసాయం బుగ్గారం

ప్రభాతవార్త 2 ఫిబ్రవరి

జగిత్యాల జిల్లామండల కేంద్రం కుందురు నర్సవ్వ పేద కుటుంబం కావడంతో అనారోగ్యం పాలై హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన



విషయం తెలుసుకుని బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ ఇంటికి వచ్చి పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు వారికీ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈకార్యక్రమంలో వారితో పాటు బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, మండల యూత్ అధ్యక్షులు సిగిరి అంజిత్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు కొడిమ్యాల రాజన్న, పోచమ్మ ఆలయ కమిటీ చేర్మెన్ మసర్తి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి పూజలు

ధర్మారం ప్రభాతవార్త

ధర్మారం మండలం ధర్మపురి ధర్మారం మండల కేంద్రంలో సిరిపురం శ్రీనివాసు గృహంలో ఆర్యవైశ్య కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి



మాత పూజాలు అంగరంగ వైభవంగా ఆర్యవైశ్య మహిళలు మంగళహారతిలో నిత్యము పూజ కార్యక్రమాలు గత తొమ్మిది రోజులుగా ప్రతి రోజూ ఉదయం కుంకుమ లక్ష్మి పూజలు, ,పూల పూజలు,పండ్ల పూజలు, సరస్వతి పూజలు, ఉదయం సాయంత్రం, ప్రతి రోజూ సాయంత్రం పురాణ కాలక్షేపం, గోత్రాల వివరాలు, మరియు మాఘ శుద్ధ విదియ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం. కరీంనగర్ వాస్తవ్యులు బుక్కా శ్రీనివాస్ గుప్తచే వైభవంగా జరిగాయి . అనంతరం ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణ మహాసభను విజయవంతం చేయాలి

గొల్లపెల్లి ప్రభాతవార్త :

ఈనెల 7వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించే వెయ్యి గొంతుకల లక్షడప్పుల మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెవులమద్ది రమేష్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద వెయ్యి గొంతుకల లక్షడప్పుల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కు మద్దతుగా మహాసభకు మండలంలోని ప్రతి మాదిగ పౌరుడు డప్పులతో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు



# ధర్మపురి వార్త

## శ్రీ వెంకటేశ్వర దేవాలయం నూతన కోనేరు ప్రారంభం ..

బుగ్గారం ప్రభాత వార్త 2 ఫిబ్రవరి

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చందయ్యా పల్లె గ్రామం శ్రీ వెంకటేశ్వర దేవాలయం గుట్ట వద్ద ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన



కోనేరును ప్రారంభించిన ట్రస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షులు సూర్య గ్లోబల్ స్కూల్ అధినేత జోగినపల్లి శ్రీధర్ రావు ప్రారంభించారు కాంగ్రెస్ నాయకులు,మాజీ ఉప సర్పంచ్ గాదే శంకరయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి చిన్నాపూర్ చం దయ్య పల్లె ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తీర్థ ప్రసాద అన్నదాన కార్యక్రమం జరుపుకున్నారు

## బాధితులను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆడ్లూరి

గొల్లపల్లి ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలో ని గుంజపడుగు గ్రామానికి చెందిన పురాణం స్పందన శనివారం రోజున రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా విషయం



తెలుసుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే గొల్లపల్లి మండల కేంద్రంలోని నరసాపురం లక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంట ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, గుంజపడుగు మాజీ ఉపసర్పంచ్ కస్తూరి హరికిరన్, సీనియర్ నాయకులు రాపల్లి గంగన్న తదితరులు పాల్గొన్నారు

## గట్రాజ్ పల్లి లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పరామర్శ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ గ్రామం గుట్రాజపల్లి కీ చెందిన లాల్చవుల కొమురెల్లి కాలికి శస్త్ర చికిత్స కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట నాయకులు బాల ముకుందం తదితరులు ఉన్నారు



# కార్మికులకు ఇచ్చిన నోటీసులు వెంటనే రద్దు చేయాలి

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఓసిపి 5లో కార్మికులకు ఇచ్చిన నోటీసులు వెంటనే రద్దు చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ జిఎంకు సూచించారు. ఆర్జీ 1 ఏరియాలోని జిడికె ఓసిపి 5లో గత రెండు రోజుల క్రితం క్యాంటీన్ విషయమై తలెత్తిన సమస్యపై ఎమ్మెల్యేకు, సిఅండ్ఎండికి ఫిర్యాదు చేసిన లెటర్‌లో స్థానికంగా ఉన్న కార్మికులు సంతకాలు చేసినందుకు అధికారులు కార్మికులకు నోటీసులు జారీ చేశారు. దీంతో ఎమ్మెల్యేకు ఫిర్యాదు



చేస్తారా అంటూ నాయకులు, పలువురు కార్మికులపై చర్యలు తీసుకుంటామని గని మెనేజ్మెంట్ బెదిరింపులకు పాల్పడుతుందని ఆదివారం ఐఎన్‌టియుసి నాయకులు జనగామ శ్రీనివాస్ గౌడ్, అరగంటి కృష్ణ హైదరాబాద్‌లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను కలిసి సమస్యపై వివరించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఆర్జీ 1 జిఎంకు ఫోన్ చేసి మాట్లాడారు. కార్మికులకు ఇచ్చిన నోటీసులను వెంటనే రద్దు చేయాలని, కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కార్మికులను ఇబ్బందులకు గురి చేసే చర్యలు మానుకోవాలని అన్నారు. కార్మికులు కూడా ఎవరూ ఆందోళనకు గురి కావద్దని, ఎల్లవేళలా తాను అండగా ఉంటానని అన్నారు.

## గిరిజనులకు కేంద్ర బడ్జెట్‌లో తీవ్ర నిరాశ

**- లైవ్ రాష్ట్ర ఇన్‌ఛార్జి నరేష్ నాయక్**

కొనరావుపేట, ప్రభాతవార్త.

కేంద్ర బడ్జెట్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా గిరిజనుల అభివృద్ధికి, సంక్షేమానికి తీవ్ర నిరాశ ఎదురైందని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ఇన్‌ఛార్జి బానోత్ నరేష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. వికసిత్ భారత్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్ర ప్రభుత్వం గిరిజనులను మరింత పేదరికంలో నెట్టె విధంగా బడ్జెట్ కేటాయింపులున్నాయని విమర్శించారు. మొత్తం 50,65,345 కోట్ల బడ్జెట్‌లో దేశ గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా కేటాయింపులు చేయాల్సిన 7శాతం ప్రకారం గిరిజన సబ్ ప్లాన్‌కు 3,54,574 కోట్లు కేటాయించాల్సి ఉండగా, కేవలం 1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు గత ఏడాది 13వేల కోట్లు కేటాయించగా, ఈ ఏడాది బడ్జెట్‌లో అదనంగా కేవలం 1924 కలిపి 14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు. ఉన్నత విద్యలో గిరిజన విద్యార్థులను మరింత ప్రోత్సహించాల్సిన కేంద్రప్రభుత్వం గతేడాది 240 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది కేవలం 2 కోట్లు మాత్రమే కేటాయించడం దేనికి సంకేతమో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు. గిరిజనుల్లో పేదరికం, అనారోగ్యం రోజు రోజుకు పెరిగిపోతుందని ఐక్య రాజ్య సమితి ఆందోళన వ్యక్తం చేసిన తరుణంలో కూడా ఉపాధి హామీ పథకం, ఆరోగ్యం వంటి కీలక రంగాల నిధుల్లో కోత పెట్టడం కేంద్ర బిజెపి ప్రభుత్వం యొక్క బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని తీవ్రంగా ఆరోపించారు. జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్ నాయక్, మండల నాయకులు ప్రకాష్, తిరుపతి, సాగర్ నాయక్ తదితరులున్నారు.

## పేదలకు వ్యతిరేకం, కార్పొరేట్‌కు అనుకూలంగా కేంద్ర బడ్జెట్

**- ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేదలకు వ్యతిరేకంగా, కార్పొరేట్‌కు అనుకూలంగా ఉందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థిక సవాళ్లను పరిష్కరించడానికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వానికి వినూత్న పరిష్కారాలు లేవని ఆరోపించారు. బడ్జెట్ కీలక ఆర్థిక సమస్యలను పరిష్కరించడం పూర్తిగా విఫలమై ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్న మరో ప్రయత్నమని అన్నారు. యువత, మహిళలు, రైతులు, బడుగు, బలహీన వర్గాల కోసం ఈ బడ్జెట్‌లో సరైన చర్యలు లేవని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణకు మరోసారి ద్రోహం చేసిందని, తీవ్ర వివక్ష చూపారని, ఇది రైతులు, పేద వ్యతిరేక బడ్జెట్ అని, ఢిల్లీ, బీహార్ లాంటి ఎన్నికలున్న రాష్ట్రాలపైనే దృష్టి పెట్టి బడ్జెట్‌ను కేంద్రం వాడుకుంటోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి 26వేల కోట్ల రూపాయలు కేంద్రానికి పన్నుల రూపకంగా వెళ్తున్నాయని, రాష్ట్రం నుంచి బిజెపికి 8 ఎంపీ సీట్లు ఇచ్చిన ప్రజలను కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు.

## గాంధీ నగర్‌లో సిఐటియు బస్తీ బాట

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని గాంధీ నగర్‌లో సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు బస్తీ బాట నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక కుటుంబ సభ్యులను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై యూనియన్ అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలపై ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. గత కొంత కాలంగా ఆర్ఓ ప్లాంట్ పని చేయడం లేదని, దీంతో మంచినీటి సమస్య ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందని, అలాగే డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని, క్వార్టర్లు వంపులో ఉండటం వల్ల లైటింగ్ తదితర సమస్యలతో ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని కార్మిక కుటుంబాలు వారి దృష్టికి తీసుకు వచ్చారు. సమస్యలపై సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్లామని తుమ్మల రాజారెడ్డి కార్మిక కుటుంబాలకు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మిక కుటుంబాలు నివాసముండే కాలనీల్లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అవుతుందని అన్నారు. కార్మిక కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎంత తీవ్రతరంగా ఉన్న సివిల్ డిపార్ట్‌మెంట్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, సంక్షేమానికి పూర్తి స్థాయిలో నిధులు అందిస్తున్నామని చెబుతున్న యాజమాన్యం మరి సమస్యల పట్ల నిర్లక్ష్యం ఎందుకు వహిస్తుందని ప్రశ్నించారు. వెంటనే సమస్యలపై స్పందించి పరిష్కరించకుంటే కార్మిక కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెపల్లి రాజమౌళి, ఆసరి మహేష్, వేణుగోపాల్ రెడ్డి, జెల్ల గజేందర్, జంగాపల్లి మల్లేష్, దాసరి సురేష్, జలగం సత్యనారాయణ, నంది నారాయణ, తిప్పారపు రాజు, మహేందర్ తదితరులున్నారు.

## టియుడబ్ల్యూజె హెచ్ 143 మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.



టియుడబ్ల్యూజె హెచ్ 143 మహాసభ పోస్టర్‌ను ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రఫీక్ మాట్లాడుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టియుడబ్ల్యూజె హెచ్ 143 మూడు జిల్లాల మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 9న వేములవాడ పట్టణంలోని మహాదేవ్ కల్యాణ మండపంలో మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు చెందిన జర్నలిస్టులు మహాసభకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. మహాసభకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరవుతున్నట్లు తెలిపారు. సీనియర్ పాత్రికేయులు తాహెర్ పాషా, రేగుల రాంప్రసాద్, కొలిపాక నర్సయ్య, తీగల మల్లికార్జున్, కనకారెడ్డి, పాశం భాస్కర్ రెడ్డి, జిల్లా రమేష్, కొత్వాల్ శ్రీనివాస్, మహమ్మద్ అజీమ్, కమలాకర్, షేక్ రియాజ్, దేవరాజు, బూర్ల సందీప్, ప్రదీప్, దుర్గం పరశురాం, అబ్బగోని రవీందర్, ప్రవీణ్, సయ్యద్ ఫహద్ పాషా, కోడం గంగాధర్, శ్రీకాంత్, ముషాహిద్, ఇమ్రాన్, షబ్బీర్, జునైద్, జబ్బర్, నాగరాజు, గంగాధర్, హరీష్, సోయబ్, శ్యాంలతోపాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నిరుపేద క్రిస్టియన్ యువతి వివాహానికి ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 28వ డివిజన్ వినోభానగర్‌కు చెందిన నిరుపేద క్రిస్టియన్ యువతి వివాహానికి విహెచ్ఆర్ ఫౌండేషన్ రూ.10వేల ఆర్థిక సహాయం చేసింది. ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న విహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్, బిఆర్ఎస్ నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి యువతి వివాహానికి ఆర్థిక సహాయం చేయాలని ఫౌండేషన్ టీం సభ్యులకు సూచించగా, ఆదివారం స్థానిక బిఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా రూ.10వేల ఆర్థిక సహాయాన్ని ఆమె కుటుంబానికి అందించారు. ఆర్థిక సహాయం చేసిన విహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యాళ్ల హరీష్ రెడ్డికి ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. 28వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండల కేంద్రంలో నివాసముండే దూర్ల మొగిలి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతునికి భార్య రజిత, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని ఆ కుటుంబంలో ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ నిరుపేద కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉండగా, ఆ కుటుంబానికి ట్రాక్టర్ యూనియన్ సభ్యులు తమ వంతు సహాయంగా 20వేల రూపాయలను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ సభ్యులు భగవంత రెడ్డి, మోతుకు మోహన్, మందాల సంజీవ్, బోయిని నర్సయ్య, రాస రవీందర్, దూర్ల నారాయణ, రఘు, శ్రీనివాస్, దశరథ రెడ్డి, నాగరాజ్, మహేష్, నర్సయ్య తదితరులున్నారు.

# కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ నల్లబ్యాడ్జీలతో ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో వివక్ష చూపించి, ఆయా రాష్ట్రాలకు నిధులు కేటాయించకపోవడం తీవ్ర అన్యాయమని అన్నారు. కేంద్రంలో గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు



చేయలేదని, మూడవసారి అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రజలు బిజెపికి 8 ఎంపీ స్థానాలు ఇస్తే ఇప్పటి వరకు తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం చేసిందేమీ లేదని అన్నారు. దమ్ముంటే బిజెపి పార్టీ పార్లమెంట్ సభ్యులు రాజీనామా చేసి ప్రజా తీర్పునకు రావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో రామగుండం డిప్యూటీ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి, సీనియర్ కార్పొరేటర్ కొలిపాక సుజాత, సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య, టిపిసిసి కార్యదర్శి పెద్దెల్లి ప్రకాష్, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్‌తోపాటు నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.